ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 304 స్థాపితము 1938 రిజిస్టరు నం H 45

గోలకొండపత్రిక

హైదరాబాద్ 4-10-1958 శనివారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు 7 నయాపైసలు

100932

అల్జీరియాకు పంచవర్ష ప్రణాళిక

కాన్‌స్టంటీన్ [అల్జీరియా], అక్టోబరు 3: ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగాలి యిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అల్జీరియా అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికను ప్రకటించాడు తన రాజ్యాంగ ప్రతిపాదనల్ని అల్జీరియా సమర్థించినందున యిక ఎల్లకాలం ఫ్రాన్సు, అల్జీరియాలు కలసి మనగలవని అయనన్నాడు. పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వోద్యోగులలో దేశీయులకులలో అధమం 10 శాతం అల్జీరియావారై ఉంటారన్నాడు ముస్లిం రైతులకు భూమి పంపిణీ చేయబడుతుందన్నాడు. రెండు నెలలలో అల్జీరియాలో ఎన్నికలు జరుగుతాయనీ 4లక్షల కొత్త ఉద్యోగాలు కల్పించబడుతాయనీ అన్నాడు.

దసరా, దీపావళి పండుగలకు
చీరె శృంగారమే స్త్రీకి సొగసు!
సిల్కు చీరె లిచ్చు వింత సొగసు!!
ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, పలురకములు-
ఎంచుకొనుటకు దయచేయండి.
ధర్మవరం సిల్క్ హౌస్,
జనరల్ బజార్, సికింద్రాబాద్.
Publicity Arts:

'అణ్వస్త్ర పాటవ పరీక్షల్ని వెంటనే నిలిపివేయాలి' — డా॥ప్రసాద్

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పరిపాలనా వ్యవస్థ

మెహతా సిఫారు ప్రకారం పటిష్ఠంచేసే పథకానికి ప్రభుత్వంచే రు. 6 లక్షల మంజూరి

పంచాతీలు లేని గ్రామాలకు 6 నెలలలో పంచాయితీలు

హైదరాబాదు, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పరిపాలనా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి ఉద్దేశించబడిన పథకానికి ప్రభుత్వం రు. 6 లక్షల్ని మంజూరి చేసిందని స్థానిక పరిపాలన ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ జి. సింహాద్రి నేడిక్కడ విలేఖరులకు తెలియ చేశారు. పరిపాలనను ప్రజాస్వామికంగా వికేంద్రీకరించే యీకొత్త పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని గ్రామాలకూ పంచాయితీలు ఏర్పడతాయి.

ఆంధ్ర ప్రాంతంలో పంచాయితీలు లేనిచోట్ల పంచాయితీల ఏర్పాటు దాదాపు పూర్తయింది. తెలంగాణలో ఆరునెలలలో పూర్తవుతుంది. కొత్త వ్యవస్థలో పంచాతీలు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించ డానికి వీలుగా ప్రభుత్వం పంచాయితీ పరిపాలనను పటిష్ఠం చేస్తున్నదని శ్రీ సింహాద్రి అన్నారు. స్థానిక స్వపరిపాలనలో కావించబడినమార్పులు పైనుండి క్రిందివరకూ పరిపాలన సక్రమంగా జరిగేటట్లు దోహదం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బల్వంతరాయ్ కమిటీ నివేదికను అమలు జరపడంలోనే యీ కొత్త చర్యలు అవసరమౌతున్నవి.

మొదటి సారిగా 62గురు డివిజనల్ పంచాయితీ ఆఫీసర్లు నియమించబడినారని శ్రీసింహాద్రి వెల్లడించారు. ప్రతి ఆఫీసర్ ఒక రెవిన్యూ డివిజన్‌లోని పంచాయితీలకు ఇన్-ఛార్జిగా ఉంటారు. ఇంతవరకూ తాలూకాకు ఒక డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్ మాత్రమే ఉండేవారు. ఇప్పుడు తాలూకాలోని ప్రతి ఎన్.ఇ.ఎస్. బ్లాకు ప్రాంతానికి ఒకటిచొప్పున డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్ ఉంటారు. బ్లాకు ప్రాంతంలోని పంచాయితీ ఆఫీసరు పంచాయితీలకు ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగా కూడ ఉంటాడు.

కొత్తగా ఎన్నికైన పంచాయతీ అధ్యక్షులకు పద్దుల సేకరణ, అకౌంట్స్ నిర్వహణ మున్నగు అంశాలపై ఒక వారంరోజులపాటు శిక్షణనుబ్లాకులలోని పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, యితర ప్రాంతాలలోనిడిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లు నిర్వహిస్తారు.

ఆంధ్రలో 10,000 తెలంగాణలో 1252 పంచాయతీలున్నవి. తెలంగాణలో పంచాయతీలులేని గ్రామాలలో పంచాయతీల్ని ఏర్పరచే కార్యక్రమం ఆరు నెలలలోనే పూర్తవుతుంది అనగా యీ ఆర్థిక సంవత్సరాంతానికి రాష్ట్రమంతటా పంచాయతీలు ఉంటాయి.

తెలంగాణప్రాంతంలో నియమించడానికై ప్రభుత్వం ఇటీవల అనేక మంది డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లను రిక్రూట్ చేసిందని ఆయనన్నారు. వీరికి పంచాయతీ పరిపాలన విషయములో రెండు కేంద్రాలలో (నిజామాబాద్, వరంగల్‌లలో) 15 రోజులపాటుశిక్షణ యివ్వబడుతుంది. ఆతరువాత హైదరాబాదులో - ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయమై-వారం రోజుల శిక్షణ యివ్వబడుతుంది.

మునిసిపాలిటీల పరిపాలనా వ్యవహారాల్ని చూసేందుకు స్థానిక సంస్థల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిందని ఆయనన్నారు.

పంచాయితీ పనులు త్వరితగతిని జరగడానికిగాను పంచాయితీ ఇంజనీరింగ్ సర్వీసును బలపర్చాలని నిర్ణయించబడింది. ప్రస్తుతం యీ సర్వీసులో ఒకే డివిజనల్ ఇంజనీరు, నలుగురు అసిస్టెంట్ ఇంజనీర్లు, 28 గురు సూపర్వయిజర్లు, 72 మంది ఓవర్సీర్లు ఉన్నారు. పంచాయితీ ఇంజనీరింగ్ సర్వీసు వారినీ ఎస్-ఇ-ఎస్- బ్లాకుల ఇంజనీరింగ్ సర్వీసు వారినీ సమీకరించాలని నిర్ణయించబడింది.

చీఫ్ వాల్యుయేషన్ అధికార పదవిని కూడ ప్రభుత్వం మంజూరిచేసినట్లు ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నారు. అతని పనిలో సహకరించడానికి నలుగురు అసిస్టెంట్ వాల్యుయేషన్ ఆఫీసర్లుంటారు.

నేడే శ్రీ ఎస్.కె. పాటిల్ హైదరాబాదుకు రాక

విజయవాడలో ఆర్. ఎం. ఎస్. పనివారి మహాసభలో పాల్గొనే నిమిత్తం

హైదరాబాద్, అక్టో 3

కేంద్ర రవాణాల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అఖిలభారత ఆర్-ఎం-ఎస్- పనివారి మహాసభలో ప్రసంగించడానికి ఢిల్లీనుండి విజయవాడ వెడుతూ రేపు విమానంలో హైదరాబాద్ వస్తారు.

శ్రీ పాటిల్ తిరిగి అక్టోబర్ 6వ తేదీన హైదరాబాద్‌వచ్చి హైదరాబాద్ ఆర్-ఎం-ఎస్ ఆవరణలో తంతి తపాలా పనివారి సమావేశంలో ప్రసంగిస్తారు.

అక్టోబర్ 7వ తేదీన ఆర్-ఎం-ఎస్ పనివారి రాయబార వర్గాన్ని శ్రీ పాటిల్ కలుసుకొంటారు.

విజయవాడలో జరిగే ఆర్-ఎం-ఎస్- పనివారి మహాసభకు ప్రముఖ ప్రజాపార్టీ నాయకుడు, మాజీ మునిసిపల్ చైర్మన్ అయిన డా॥ టి-బి-ఎస్ చలపతిరావు అధ్యక్షతలో ఏర్పడిన ఆహ్వానసంఘం చురుగ్గా ఏర్పాట్లను చేస్తున్నది.

నెల్లూరుకాలేజీవిద్యార్థుల సమ్మె

ఫీజుల హెచ్చింపునకు నిరసనగా

నెల్లూరు, అక్టోబర్ 3

నెల్లూరులోని వి. ఆర్. కాలేజీకి చెందిన మొత్తం 1050 మంది విద్యార్థులూ నిన్న సమ్మె చేశారు.

కాలేజి ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున అదనపు ఆదాయం నిమిత్తం కాలేజీయాజమాన్యవర్గమువారుఒక్క ఫోర్తియర్ క్లాసుకు తప్ప మిగిలిన అన్ని క్లాసులకు ఫీజులు హెచ్చించినందుకు నిరసనగా విద్యార్థులీ సమ్మె జరిపారు.

కాలేజీ రెండో టరంకు ఫీజులుకట్టవలసిన ఆఖరు తేదీ అక్టోబరు 2.

ప్రపంచ ప్రజల సంక్షేమం దృష్ట్యా యీచర్య అత్యవసరమని విజ్ఞప్తి

అలసిపోయినందున ఒకపూట రాష్ట్రపతి పరిపూర్ణ విశ్రాంతి

టోక్యో, అక్టోబరు 3

ప్రపంచ ప్రజల సంక్షేమం దృష్ట్యా అణ్వస్త్ర పాటవ పరీక్షల్ని వెంటనే నిలిపి వేయాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో విజ్ఞప్తి చేశారు. డా॥ ప్రసాదు గాంధీజీ అహింసా ధానాన్ని వివరించి ప్రజలు యుద్ధ ప్రమాదాల గురించి మాట్లాడని రోజు రాగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి టోక్యోలో అతిథి గృహంలో యిచ్చిన యీ యింటర్వ్యూను మూడు స్టేషన్లు ప్రత్యేక కార్యక్రమంగా విని యోగించినవి.

పరిపూర్ణ విశ్రాంతి

రాష్ట్రపతి నేటి ఉదయం కార్యకలాపాల్నిటినీ రద్దు చేసుకొని అతిథి గృహంలో పరిపూర్ణ విశ్రాంతిని గైకొన్నారు.

రాష్ట్రపతి అలసిపోయి ఉన్నందున యీ విశ్రాంతి అవసరమైనదని భారత రాయబారి శ్రీ రాజ్ కుమార్ ప్రతిపాదించారు. ఒకరు వివరించారు. అయితే రాష్ట్రపతి సాయింత్రం కార్యక్రమాల్నిటిలోనూ పాల్గొన్నారు. జపాన్‌లోని పెద్ద థియేటర్‌లో జపాన్ నాటకాన్ని రాష్ట్రపతి తిలకించారు.

రాత్రి రాష్ట్రపతి జపాన్ చక్రవర్తి దంపతుల గౌరవార్థం విందుచేశారు ఈ విందుకు 60 మంది చక్రవర్తి కుటుంబ సభ్యులు, ప్రధాని కిషి, యితర మంత్రులు హాజరైనారు

పట్టాలు తప్పిన గూడ్సు ఇంజన్

కింగ్స్‌వేవద్ద సంఘటన

హైదరాబాదు, అక్టో 3

నేడు నికింద్రాబాద్ కింగ్స్‌వేవద్ద పంటింగ్ లిమిట్ చట్రాలకు ఢీకొని ఒక గూడ్సు ఇంజన్ పట్టాలు తప్పింది ఆ యింజన్ దానికి అతకబడిన వేగన్ల ఆధారంతో క్రిందికి ప్రేలాడటం కనిపించినది.

డ్రైవర్ బ్రేకుల్ని ఉపయోగించని కారణంగా అది లిమిట్ చట్రాలకు ఢీకొన్నదని తెలుస్తున్నది.

రోడ్లు, జలమార్గాల రవాణాల సమన్వయం

కేంద్ర ప్రభుత్వంచే సలహాసంఘ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

రోడ్లు నదులు కాలువల రవాణాలమధ్య ఎక్కువ సమన్వయాన్ని సాధించేందుకు భారత ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించినది. దీనికి కేంద్ర రవాణాల స్టేట్ మంత్రి శ్రీ రాజబహదూర్ అధ్యక్షుడు 15 గురు అధికార సభ్యులు, 15 గురు అనధికార సభ్యులు తరువాత నియమించబడుతారు. ఈ నెలలోనే సలహాసంఘ తొలి సమావేశం జరుగుతుంది-

బర్మా భవితవ్యాన్ని యూనూ నిర్ణయించారు

సైనిక విప్లవం జరుగలేదని ప్రధానినెహ్రూ ప్రస్తావన

న్యూఢిల్లీ, అక్టో 3

"బర్మాలో అనుసరించవలసిన విధానమేమిటో నిర్ణయించినది సైన్యం కాదు, బర్మాప్రధాని యూనూ" అని నిన్నవిలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ ప్రధానినెహ్రూ అన్నారు

బర్మాలో సైనిక విప్లవం వంటిదేది జరుగలేదనీ యూనూ స్వయంగా మధ్యకాలానికి అనుగుణమైన విధానాన్ని నిర్ణయించి ప్రభుత్వాన్ని సైనికాధికారి వరంచేశాడనీ నెహ్రూ వివరించారు బర్మాలో సైనిక విప్లవం జరుగలేదన్న అంశాన్ని రెండురోజుల క్రింద యూనూకూడా ప్రకటించి ఉన్నారు-

టిబెట్‌ను గురించి ప్రస్తావించి ప్రధాని నెహ్రూ యిక్కడికి చేరే వార్తలనుగురించి ఆలోచించుకోడానికి అనువయినంత మామూలు పరిస్థితులు అక్కడ లేవు అన్నారు-

రెండు వారాలనుండి తాను పత్రికలే చదువుట పడలేదనీ అందువల్ల అల్జీరియా విషయంగాని రష్యా తిరిగి అణ్వస్త్ర ప్రయోగాలు ప్రారంభించడం విషయంగాని తానేమీ చెప్పజాలనని నెహ్రూ చెప్పారు.

ప్రధానినెహ్రూకు నిన్న భూటాన్ నుండి తిరిగి రాగానే ఘనమైన స్వాగతం ఇవ్వబడిన సంగతి పాఠకులకు తెలిసినదే.

ఆస్ట్రేలియాచే ఉచితంగా 9వేల టన్నుల గోధుమ

త్వరలో భారతదేశానికి సరఫరా చేయబడే వైనం

సిడ్నీ, అక్టోబర్ 3

కొలంబో పథకంక్రింద ఆస్ట్రేలియా త్వరలో భారతదేశానికి9,000టన్నుల గోధుమను సరఫరాచేస్తుంది ఉచితంగా సరఫరా చేయబడే ఈ గోధుమ విలువ రు 89 లక్షలుంటుంది. దీనిని అమ్మగా వచ్చిన డబ్బు ఉభయ ప్రభుత్వాలూ అంగీకరించిన అభివృద్ధి ప్రణాళికలకు ఖర్చు చేయబడుతుంది.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో 'బ్లడ్‌బ్యాంక్' ప్రారంభం

ప్రసవం వలన రక్తహీనలయ్యే స్త్రీలకొరకై విరివిగా రక్తదానం చేయాలని విజ్ఞప్తి

(మా స్టాఫ్ విలేఖరి)

హైదరాబాద్, అక్టోబరు 3

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో "బ్లడ్ బ్యాంక్"కు రాష్ట్ర గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సచార్ నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ రక్తం అవసరమున్న స్త్రీల అవసరాల్ని తీర్చడానికి ప్రజలు విరివిగా తమ రక్తాన్ని దానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ముఖ్యంగా స్త్రీలు, సంఘసేవకులు యీ కృషిలో ముఖ్యపాత్రను నిర్వహించాలనీ, జీవమరణ సమస్యను ఎదుర్కొంటున్న బాధిత ప్రజలకు రక్తాన్ని దానం చేయడంకంటె అధికమైన మానవసేవ ఉండదని ఆమె అన్నారు. ప్రసవానంతరం రక్తహీనత వలన చాల మంది స్త్రీలు ప్రాణాల్ని కోల్పోతారు. ఎక్కువగా రక్తాన్ని నిల్వచేసి అట్టి ప్రమాదాలమనివారించడంఅవసరం రక్తాన్ని దానంచేసినందుకు యిచ్చే డబ్బు పూర్తిగా దాతకు అందజేయబడాలనీ, మధ్యవర్తి కమీషన్ పొందే పద్ధతికి స్వస్తి చెప్పాలనీ ఆమె విజ్ఞప్తి చేశారు, దాతకు రు. 10 చొప్పున [illegible] అన్నారు. దీనివలన ప్రజలుఎక్కువగా రక్తాన్ని దానం చేయడానికి వచ్చేవీలుంటుంది.

అవసరమైనప్పుడెల్లా తన రక్తాన్ని దానం చేయగలనని శ్రీమతి లలితా సచార్ అన్నారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ శ్రీమతి పి ఎం. నాయుడు శ్రీమతి సచార్‌కు, తదితరులకు స్వాగతం చెబుతూ ప్రసవాల వలన రక్తహీనతకు లోనయ్యేస్త్రీలను రక్షించవలసిన అవశ్యకతను వివరించారు.

ప్రసూతి ఆసుపత్రిలోని తల్లులు, పిల్లలకు గత సంవత్సరం 247 సీసాల రక్తం అవసరం కాగా దానిని సెంట్రల్ బ్లడ్ బ్యాంక్ నుండి గైకొనడం జరిగిందని డా॥ కనకదుర్గాంబ తన అవగాహనసంగంలో తెలియచేశారు.

సభకు అధ్యక్షత వహించిన ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా॥ అంకన్ చంద్ర యీ విషయమై చాల శ్రద్ధగైకొంటున్న శ్రీమతిసచార్‌కు జోహార్లు అర్పించారు. ఈ బ్యాంకుకు ఎక్కువ మంది రక్తదాతల్ని పంపాలని ఆయన సంఘ సేవకులకు విజ్ఞప్తిచేశారు వీరలు ధనానికి ఆశించి తరచు రక్తాన్ని దానం చేస్తారనీ, శాంతి దీనిని ప్రోత్సహించ రాదనీ ఆయనన్నారు. వైద్యశాఖ డైరెక్టరు మేజరు కె-ఎస్-రావు వివిధ పథకాల్ని అమలు జరపడంద్వారా వైద్యశాఖ కార్యకలాపాల్ని విస్తరింప చేస్తున్నందుకు అభినందించారు. ప్రతి ఆసుపత్రికీ "బ్లడ్ బ్యాంక్" అవసరమన్నారు. ఇట్టి [illegible] పరం. బ్యాగ్‌ధానంతో బచ్చికంగా రక్తాన్ని దానం చేయాలని ఆయనన్నారు.

డా॥ జయశ్రీ కిర్లోస్కర్ వందన సమర్పణం గావించారు. శ్రీమతి నీలం సంజీవ రెడ్డి, శ్రీమతి కాసు బ్రహ్మానంద రెడ్డి, శ్రీమతి చోడగం అమ్మన్నరాజా [ఎం-ఎల్-ఎ] ప్రభృతులు హాజరైవారిలో గలరు.

స్టాకులు, కొన్నధర, అమ్మకం ధరలు తేల్చాలి

వ్యాపారస్తులచే వివరాలు అందజేయిస్తే ధరల తగ్గుదలకు చర్యలు తీసుకోవచ్చునని శ్రీ రంగారెడ్డి

మిగులు రాష్ట్రంలో ధరల పెరుగుదల విచిత్రంగాఉంది

హైదరాబాద్, అక్టోబరు 3

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను అరికట్టడానికి సూచన చేస్తూ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి నేడొక ప్రకటనలో ప్రతి వ్యాపారస్తుడు తనవద్దగల ధాన్యం స్టాకును, దాని కొన్నధరను-ప్రస్తుతం అమ్ముతున్న ధరను వెల్లండించేట్లు చేయాలనీ అందుకు వ్యతిరేకించే వారిని శిక్షార్హుల్ని చేయాలనీ అన్నారు. మిగులు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌లో ధరలు పెరగడం విచిత్రంగా ఉన్నదని ఆయన్నారు.

నేడు శ్రీ రంగారెడ్డి విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆహారపరిస్థితిపట్ల శ్రద్ధవహిస్తూ సమాచారాన్ని సేకరిస్తూ వ్యవహరించాల్సిందిగా తాను డి-సి-సి లకు ఎం-సి-సి-లకు ఎం-ఎల్-ఎ-లకు ఎం-పి-లకు సర్క్యులర్ పంపానన్నారు. ధరల తగ్గుదలకు ఆహార ధాన్యాల సమపంపిణీకి అనువగు వాతావరణాన్నికల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు దిగువ కమిటీలకు తోడ్పడుతూ పర్యటించాలని కూడా శ్రీ రంగారెడ్డి కోరారు ధాన్యాల పంపిణీకిగాను తమవద్దగల స్టాకుల్ని ప్రభుత్వ పరం చేయాల్సిందిగా కాంగ్రెసువారు వ్యాపారస్తుల్ని అర్థిస్తారని ఆయన చెప్పారు.

ప్రకృతి విపర్యయాలవల్ల ధరలు పెరిగిపోతున్న యీ పరిస్థితిని పరిపాలనాత్మక చర్యలు ప్రజాహిత చర్యల ద్వారా అరికట్టాలని ఆయన భావించారు. ధాన్యాల ధరలు తగ్గించడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కావిస్తున్న కృషిని చేస్తున్నధాన్యం సప్లయిలను ప్రతి మండల కాంగ్రెసు వారు విధిగా ప్రజలకు అవగాహన చేయాలని ఆయన అన్నారు. ఆందోళనతో కాక విశ్వాసంతో సమస్యను ఎదుర్కొనాలని శ్రీ పి. రంగారెడ్డి ఉద్బోధించారు. ఆందోళనవల్ల రాజకీయ ఆర్థికరంగాల్లోగల స్వార్థపరులవల్ల ప్రజలకు కలిగేమేలుకన్న కీడెక్కువ ఉంటుందని కాంగ్రెసు వాదులు ప్రజలకు తెలియ బరచాలని ఆయన కోరారు.

కొన్నిప్రతిపక్షాలు తలపెడుతున్న నిరశన వ్రతాలు, సత్యాగ్రహాలు, ధాన్యం దుకాణాలపై దాడులు ప్రజలకు లాభం చేకూర్చవు; పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తాయి. అందువల్ల జాతీయ సమస్యగా ఉన్నఆహారపరిస్థితి పట్ల తమ కార్యక్రమ పంథాను ప్రతిపక్షాలు పునరాలోచించుకోవాలని శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

దేశంలో అధికాహారోత్పత్తి అవశ్యకత ఉన్నందున పిలుస్తూంత వరకూ సమష్టి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు ప్రతిపాదించారు. ఇది రైతుల అంగీకారంతో కొత్త ప్రాజెక్టుల క్రింది భూముల్లోనో గ్రామదాన భూముల్లోనో అమలు పరచాలని ఆయన సూచించారు.

రైతుకు తన ఫలసాయానికి సరసమైన ధర లభించగలదన్న విశ్వాసం కూడా కల్పించాలంటూ శ్రీ పిడతల రంగారెడ్డి అధిక ధాన్యం ధరలవల్ల ప్రజలకు కష్టాలేర్పడడమేకాక అభివృద్ధి ప్రాజెక్టుల ఖర్చుకూడా పెరుగుతుందన్నారు. ఇప్పుడు ధరలు అధికంగానే ఉన్నందున కనీస ధరలను నిర్ణయించవలసిన అవశ్యకత లేదని ఆయన భావించారు.

[యు-పి-ఐ]

అణు ప్రయోగాల్ని తిరిగి ప్రారంభించిన కారణం

తమ సంకల్పానికి అమెరికా, బ్రిటన్‌లు కలసి రాకపోవడమేనని రష్యా వివరణ

మాస్కో, అక్టోబర్ 3

సోవియట్ రష్యా మళ్ళీ అణ్వస్త్ర ప్రయోగాల్ని ప్రారంభించినదనే వార్తల్ని 'టాస్' వార్తాసంస్థ నేడు ధ్రువపరిచింది,

వెంటనే ప్రపంచ వ్యాపితంగా అణు ప్రయోగాల్ని విరమించాలనే తన ప్రతిపాదనను అమెరికా, బ్రిటన్‌లు ఆమోదించ నందుకు రష్యా యీ చర్యను తీసుకోవలసి వచ్చిందని 'టాస్' వివరించినది.

రష్యాగత మార్చిలో అణు ప్రయోగాల్ని నిలిపివేసింది. అలాగా మిగతావారూ నిలిపివేయాలని వాంఛించినది. కాని అమెరికా, బ్రిటన్‌లు యీ అవకాశాన్ని మరిన్ని ప్రయోగాలు చేయడానికే వినియోగించుకొన్నవి, మార్చినుండి యింతవరకూ ఒక్క అమెరికాయే 40 అణుప్రయోగాలు నిర్వహించింది.

అణు ప్రయోగాల్ని గుర్తించవచ్చునని తెనీవా సభలో నిపుణులు నిర్ణయించిన తరువాతనైనా అమెరికా, బ్రిటన్‌లు తమ ప్రయోగాల్ని నిలిపివేయగలవని రష్యా ఆశించినది ఈ విషయమై అమెరికా, బ్రిటన్‌లు తనతో ఒప్పందాన్ని కుదుర్చుకోగలవని కూడ భావించినది. అయితే తాము ప్రయోగాల్ని కొనసాగిస్తామని అదేశాలు ప్రకటించినవి. దానితో రష్యా అణుప్రయోగాల నిలుపుదలకు స్వస్తిచెప్పింది తన భద్రతకు దెబ్బ కలగడాన్ని రష్యా ఎన్నటికీ సహించదు.

తిరిగి ప్రయోగాల్ని ప్రారంభించవలసి వచ్చినా అణుప్రయోగాల్ని ప్రపంచ వ్యాప్తంగా నిషేధించడానికి ప్రయత్నాల్ని రష్యా కొనసాగిస్తుందని పేర్కొనబడింది.

— —

న్యూఢిల్లీ, అక్టోబరు 3

దేశంలో కుట్టుయంత్రాల ఎగుమతి ఎక్కువయింది. నిరుడు 4 436 కుట్టుయంత్రాలు విదేశాలకు ఎగుమతి చేయబడినవి. అందు బ్రిటన్, జపాన్, ఆఫ్రికా దేశాలే ఎక్కువగా భారత కుట్టు యంత్రాల్ని దిగుమతి చేసుకొన్నవి.

అమెరికాపై ఎక్కువగా ఇండియా ఆధార పడుతున్న పరిస్థితి

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం పరిశీలన

మద్రాసు, అక్టోబర్ 3

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ యు పి. ఐ. విలేఖరితో ముచ్చటిస్తూ నేడిక్కడ సమావేశమైన కేంద్ర కార్యవర్గము భారత ఆర్థిక వ్యవస్థకు ఎక్కువగా అమెరికాపై ఆధారపడుతున్నదన్నను పరిశీలిస్తున్నదన్నారు. ప్రణాళికఅంచనాలలో లోటుపాటు గురించి కూడ కేంద్ర కార్యవర్గం పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

కేరళ వ్యవహారాలు - ముఖ్యంగా విషమించిన ఆహార పరిస్థితి గురించి-పార్టీ పరిశీలించగలదని శ్రీ అజయఘోష్ అన్నారు ధరలు పెరగకుండా ఆరికట్టే సామర్థ్యం భారత ప్రభుత్వానికి ఉన్నదా? అనే విషయమై ఆయన సందేహం వెలిబుచ్చారు

అంతర్జాతీయ ఉద్రిక్తతను ప్రస్తావించి ఫార్మోజా ప్రాంతంనుండి అమెరికా దళాల్ని ఉపసంహరించుకొంటే గాని ప్రస్తుత పరిస్థితి శాంతియుత పరిష్కారం సాధ్యం కాదని ఆయనన్నారు.

కేంద్ర కార్యవర్గ సభ్యులు 25 గురిలో 22 మంది నేటి సమావేశంలో పాల్గొన్నారు.

కేరళ వ్యవహారాలలో కేంద్ర జోక్యం గురించినసమస్యను నిర్ణయించవలసి ఉన్నందున సమావేశం స్థితి దశలో సాగుతున్నట్లు తెలుస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో ఆహార గింజలవలన ఆందోళన. దాని నివిరమించవలసిన అవశ్యకతను గురించి పార్టీ పరిశీలిస్తుందని కూడ తెలుస్తున్నది

[యు. పి. ఐ.]

రెండో ప్రణాళికలోనే తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణం

వివరాలను ప్లానింగ్ కమిషన్ ఆలోచిస్తున్నదట

అనంతపూర్, అక్టో 3

మొత్తం 28 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడవలసిన తుంగభద్ర ఎగువ కాలువ ప్రాజెక్టు నిర్మాణం రెండు అంచెలుగా చేపట్టబడుతుందనీ మొదటి అంచె- 11కోట్ల విలువగలది-రెండో ప్రణాళికలోను రెండో అంచె మూడో ప్రణాళికలోను చేర్చబడుతుందని అధికారవర్గాల్లో తెలిసింది.

ప్లానింగ్ కమిషన్ వారు యీ ప్రాజెక్టు వివరాలు ఆలోచిస్తున్నారు: నిష్పత్తి ప్రాతిపదికపై యీ ప్రాజెక్టు ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలకు లాభకారి అవుతుంది. ఈప్రాజెక్టువల్ల అనంతపూర్, కడపజిల్లాలు (ఆంధ్ర). బళ్ళారి జిల్లా (మైసూరు) కాను ప్రయోజనం నుండి దూరం కాగలవు.

మొదటిఅంచెలో ప్రాజెక్టునుపూర్తి చేస్తారు. రెండో అంచెలో ఎక్కువ భాగాన్ని ఆయకట్టులో చేర్చడానికి అభివృద్ధికృషి సాగిస్తారు

ఈప్రాజెక్టును ఆలస్యం లేకుండా చేపట్టాలని కోరుతూ యీమధ్య 25 మంది ఆంధ్రప్రదేశ్ ఎం పిలు ప్రధాని నెహ్రూకు ప్లానింగ్ కమిషన్‌కు మెమోరాండములుఅందజేశారు. గత నెల ఢిల్లీలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి కూడా ప్లానింగ్ కమిషన్‌తో యీ విషయం చర్చించారు కొద్దిరోజుల్లోనే తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణాన్ని గూర్చి కేంద్రప్రభుత్వప్రకటించగలదని తెలుస్తున్నది.

తక్కువ ధరలో ఉత్తమమైనవి ఎంచుకోండి!
ప్లెయిన్, ప్రింటెడ్, ఎంబ్రాయిడర్, నవీనమైన నైలాన్ చీరెలు.
మరియు
అందమైన దుస్తులు
గొప్ప తగ్గింపు
అమ్మకము
ఫ్యాషన్స్
(A. A) పార్కులేన్, (ఫోన్: 6258) సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్‌లో చవిటి భూముల సేద్యం

పథకాలు అమలు పరచడానికి భూవిజ్ఞాన వ్యవహారాల సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, అక్టో 3

మద్రాసు రాష్ట్రంలోనూ రాజస్థాన్‌లోనూ చవిటి నేలలు, ఉప్పు నేలలను సాగుటి క్రిందికి తెచ్చేందుకు భారతీయ వ్యవసాయ పరిశోధనల సంస్థ భూవిజ్ఞాన వ్యవహారాల సంఘం కొన్ని పథకాలను సిఫార్సు చేసింది. భూసార రక్షణ వ్యవహారాల బోర్డు సీనియరు డైరెక్టరు డా॥ జె. కె. బాసు యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

భూసార రక్షణకు వుపయోగించే పశువుల పన్పి ఎరువులు, జిప్సం మొదలైన వాటిని యీ రాష్ట్రాల్లోని యీ రకం భూములలో వేసిన తర్వాత మురుగు నీరు పోవడానికి సరైన ఏర్పాట్లు చేయడానికీ, తెగుళ్ళను నిరోధించే పంటలను వేయడానికి ఆ పథకాలను రూపొందించారు.

రాష్ట్రాల భూవిజ్ఞానవేత్తలు కూడ యీ సమావేశానికి హాజరైనారు. ప్రస్తుత భూసార రక్షణ పథకాలను ఆంధ్రప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరింప చేయడానికి యీ సమావేశం ఆమోదించింది. దేశములో ఉప్పు, చవిటి భూములనేక లక్షల ఎకరాలు వున్నందున, వాటిని పునరుద్ధరిస్తే అధికాహారోత్పత్తికి తోడ్పడగలవు కాబట్టి యీ పథకాలు ముఖ్యమైనవి. భూవిజ్ఞానం గ్రామీణ ఆర్థిక శాస్త్రజ్ఞులలో యిటీవలి అభ్యుదయాన్ని గురించి వచ్చే సంవత్సరం మొదట్లో ఒక విద్వద్గోష్ఠి నేర్పాటు చేయాలని కూడ యీ సంఘం సిఫారసు చేసింది. దున్నదగిన భూమిలో పచ్చికను పెంచడానికి ఒక పథకాన్ని యీ సంస్థ శాలూకు గ్రామీణ ఆర్థిక శాస్త్ర విషయిక సంఘం సిఫార్సు చేసింది. విడి కమతాలలో పంటల పద్ధతులకు సంబంధించిన అంశాలను పరిశీలించాలని కూడ సూచించారు.

వరద పీడితులకు సహాయం

ఆదిలాబాద్ జిల్లాలో

ఆదిలాబాద్, అక్టో 3

చిన్నూరు తాలూకాలో వరద బాధితులకు సహాయం నిమిత్తం 30 వేలు అవసరమని కలెక్టరుకు నివేదిక అందజేయబడింది. తాలూకా వరద బాధిత సహాయతా సంఘం వారు పెయ్యిరూపాయలు సేకరించారు.

అసిఫాబాద్ డిప్యూటీ కలెక్టరు పీర్పూరు తాలూకా వరద పీడిత గ్రామాలలో రు. 10225లు పంచిపెట్టారు.

పెద్దవాగు వరదల్లో సీతానగర్ పర్కిల్‌కు చెందిన 9 గ్రామాలు దెబ్బతిన్నాయి. పునరావాస కృషి సాగుతున్నది.

పసందైన 15 వ వారం

బాంబే ఫిలిమ్స్ వారి

యువతి

తా॥ సోహరాబ్ మోడి, నిగార్ దిలీప్‌కుమార్, మీనాకుమారి

నిర్మాత: సావక్ బి. వాచ.

దర్శకత్వం: బిమల్ రాయ్.

సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్

హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల).

(Trupix)

విళంబి సం॥ భాద్రపద బ॥ షష్ఠి సా 5-27 మగ్నశిం పూర్తి వ. వ. 11-29 మొ: 1-19 వరకు (శాలివాహన శకము: 12-7-1880) 1958 అక్టోబర్ 4 శనివారము

'మార్కెట్‌పై ఆధార పడరాదు

"మన గ్రామాలలో ఉత్పత్తిఅయినవస్తువులను గ్రామాలలోనే వినియోగ వస్తువులుగా తయారు చేసుకోవాలి. వాటిని మనమే సక్రమంగా ఉపయోగ పెట్టుకోవాలి. ఇలాంటి పద్ధతినలవరుచుకుంటే మనం మాటి మాటికి మార్కెటుకు పరుగెత్తి వారి దయాధర్మాలపై ఆధారపడవలసిన పని ఉండదు"

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం 3280

1958 అక్టోబర్ 4 శనివారము

అభివృద్ధి బ్లాకులలో కార్యకలాపాలు

ఈమధ్య ప్లానింగ్ శాఖామంత్రి గారు ఢిల్లీకి వెళ్ళివచ్చిన తరువాత ఒక ప్రకటన జేయుచు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రము కేటాయించిన డబ్బులో యేమియును కోత జరుగలేదని సంతోషము ప్రకటించినారు. తగినంత ద్రవ్యము మరియు ఆర్థిక సహకారము ప్లానింగ్ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు లభించుచున్నదని యీ ప్రకటనలో ప్లానింగ్ మంత్రిగారు తమ హర్షామోదములు తెలిపియున్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని నిర్ణయించు కొలతబద్ద కేవలము కేంద్రమునుండి లభించు ద్రవ్య సహకారము కాదు. అభివృద్ధి బ్లాకులలో పనులు యెంతవరకు సంతృప్తికరముగా జరుగుచున్నవనునది ముఖ్యమైన ప్రశ్న. ఈ బ్లాకులమీద ఖర్చు చేయబడుచున్నద్రవ్యము సద్వినియోగము కాకపోయినచో, ఇందువలన సత్ఫలితాలు లభించకపోయినచో, ఆశించిన ఉద్దేశాలు నెరవేరకపోయినచో, పైనుండి యెంత డబ్బు లభించినప్పటికిని, ప్రభుత్వ ఖాతాలో అభివృద్ధి ఖర్చు యెంత యెక్కువ వ్రాసియున్నప్పటికిని యేమాత్రమును ప్రయోజనము లేదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ప్లానింగ్ శాఖ యీ సత్యమును గమనించవలసియున్నది. ప్రజలు పన్నుల రూపకముగా చెల్లించు డబ్బు కేంద్రమునుండి లభించినప్పటికిని, రాష్ట్ర ఖజానానుండి లభించినప్పటికిని అందులో ప్రతి నయాపైస సద్వినియోగమగునట్లు చూడవలసిన బాధ్యత ప్లానింగ్ శాఖమీద గలదని యీ సందర్భమున ఉద్ఘాటించవలసియున్నది.

ఈ నెల ఒకట వ తేదీనాడు మా పత్రికలో అభివృద్ధి బ్లాకులలో జరుగుచున్న పనిని చూచి వచ్చిన మా విలేఖరి వ్రాసి పంపిన ఒక సమీక్షను ప్రకటించినాము. ఆ సమీక్షలోని సంగతులను ప్లానింగ్ శాఖ గమనించి, తగు సంస్కరణలు ప్రవేశపెట్టవలెనని మేము కోరుచున్నాము. ఈ సమీక్షలో సమాజాభివృద్ధికి ఉద్దేశించిన కమ్యూనిటీ ప్రాజక్టులు మరియు జాతీయ వికాస సర్వీస్ బ్లాకులలో ఉద్యోగుల మధ్య సహకార లోపము వలన పని కుంటుపడుచున్నదనియు, కొన్నిచోట్ల పరిస్థితి మిక్కిలి అధ్వాన్నముగా నున్నదనియు తెలియజేయబడినది. మాకు జిల్లాలనుండి వచ్చుచున్న వార్తలు యీసమీక్షలో తెలియజేసిన సంగతులను బలపరచుచున్నవి. ఈ సంగతులు ప్లానింగ్ శాఖయొక్క సమర్థతకు గౌరవము ఆపాదించుట లేదు. పరిస్థితులు ఇదేవిధముగా నున్నచో యీ అభివృద్ధి ప్రణాళికల వలన, జాతీయ వికాస సర్వీస్ బ్లాకుల వలన కలుగగల ప్రయోజనము యెక్కువగా నుండజాలదని చెప్పవచ్చును. మా విలేఖరి వ్రాసిన సమీక్షను పరిశీలించినప్పుడు యీ అభివృద్ధి బ్లాకులలో జరుగుచున్న పనిమీద ప్లానింగ్ శాఖ తగిన పర్యవేక్షణ చేయుటలేదని వెల్లడియగుచున్నది. ఇటువంటి అశ్రద్ధ, అజాగ్రత్త యేమాత్రము అభిలషణీయము కాజాలదని ప్లానింగ్ శాఖ గుర్తించవలసియుండును.

మా విలేఖరి తెలిపిన విషయాలలో చాల చోట్ల ధనము దుర్వినియోగమగుట, అనుకొనిన పని జరుగకపోవుట బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులు రెవెన్యూ జులుంను చెలాయించుట, సంఘసేవ యొక్క మనస్తత్వము కలిగియుండకపోవుట, తగిన ఉత్సాహము లేకపోవుట, ఉద్యోగులలో పరస్పర సహకారము ఉండకపోవుట గ్రామస్థులకు ఋణాలను మంజూరు చేయుటలో కమీషన్‌లు, విద్యావ్యాప్తికి కావలసిన సామగ్రులను కొనుటలో కమీషన్‌లు మొదలైన లోపాలు ఉన్నట్లు ప్రజలు భావించుటకు అవకాశము కలుగుచున్నదని తెలియజేయబడినది. ఇందువలన ప్రజలకు యీ కార్యకలాపాల పట్ల ఒకవిధమైన వ్యతిరేక భావము కలుగుచున్నట్లు భావించబడినది. ఈ లోపములు ఇంత సంఖ్యలోనుండుట గమనించదగియున్నది ప్రజలపట్ల నిరాదరణ మరియు గ్రూపుల సృష్టికూడ కనుపించుచున్నదని ప్రజలలో అభిప్రాయము ప్రబలుచున్నట్లు మా విలేఖరి తెలిపియున్నారు. మొత్తముమీద ఇందులో వివరింపబడిన లోటులనుగూర్చి నిష్పాక్షికమైన విచారణ మరియు పరిశీలన జరుగవలసిన అవశ్యకత కలదు. లక్షల రూపాయలు తినుచున్న యీ కార్యకలాపాల పట్ల ప్రజలకు సంపూర్ణమైన విశ్వాసము కలుగునట్లు పనులు నిర్వహించవలసిన అవశ్యకత కలదు. అందులో యేమాత్రము లోపము జరిగినప్పటికిని ప్లానింగ్ ఉద్దేశాలు, ఆశయాలు భగ్నము కాగలవు

ప్లానింగ్ ప్రణాళికల అమలును గూర్చి ప్రజలలో వ్యాపించియున్న అసంతృప్తిని గమనించి, ప్లానింగ్ శాఖను తగు విధముగా సంస్కరించవలసిన అవశ్యకత కలదు. ఈనాడు మన దేశములో ప్లానింగ్ శాఖ పని ముఖ్యాతి ముఖ్యమైనది. అందుచేత యీ శాఖకు ప్రత్యేకముగా ఒకేఒక మంత్రి ఇతరశాఖలతో దీనిని పంచుటక బాధ్యత వహించవలసియుండును. మంత్రిగారు బాధ్యత వహించు రెండు మూడు శాఖలలో ప్లానింగ్ శాఖ యొకటియైనచో, యీ విషయమై తగు శ్రద్ధ తీసికొనుటకు సరియైన అవకాశము లభించజాలదు. మొత్తముమీద మన అభివృద్ధి కార్యకలాపాల ప్రగతి నిష్పాక్షికముగా పరిశీలించి, పనులు సక్రమముగా జరుగునట్లు, ప్రతి నయాపైస చక్కగా సద్వినియోగమగునట్లు గట్టి కట్టుదిట్టాలు గావించవలసిన అవశ్యకత కలదు.

నైతిక సిద్ధాంతాలతో విజయం సాధించిన రాజకీయవాది

మహాత్మునికి జంటనగరాల పౌరుల శ్రద్ధాంజలి

ఎన్నికల పద్ధతి మారాలని రామానంద తీర్థ సూచన

సికింద్రాబాద్, అక్టో 3

రాష్ట్రశాసన మండలి అధ్యక్షులు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత తన సికింద్రాబాద్‌లోని దాదాపు 86 రాజకీయ-సాంఘిక-సాంస్కృతిక సాహిత్య సంస్థలు కలిసి సమష్టిగా నిన్న బూర్గుమహాదేవ్ హాలులో గాంధీజయంతి చర్చాగోష్ఠిని నిర్వహించాయి.

ప్రముఖ చరిత్రపరిశోధకుడు డా॥ మారేమండ రామారావు ప్రసంగిస్తూ దేశంలో రాజకీయ వైతన్యానికి నైతిక నిబంధనల్ని వినియోగించి సఫలుడయిన ప్రప్రథమ రాజకీయవేత్త మహాత్మాగాంధీఅని శ్రద్ధాంజలి ఘటించారు. నైతికాయుధంతో ప్రజలదరినీ ఏకోన్ముఖులను కావించి ఆయన స్వాతంత్ర్య సమరసారథి అయ్యారని ఆయన అన్నారు జాతి చరిత్రలోగాని సమాజచరిత్రలోగాని కడకు వ్యక్తిచరిత్రలోగాని ఏ ప్రధాన సంఘటనలవాచారిత్రికదృష్టితో ఆలోచిస్తే అవసరాలకు అనువైన నాయకత్వాన్ని మిళాయించడం సువ్యక్తమవుతుందనీ అలా సమయాలకు అవసరము అనుగుణమునైన నాయకత్వాన్ని ప్రజలకు సాధించిపెట్టి విజయంకాంచినవారు గౌతమబుద్ధుడు, అలెగ్జాండర్, శివాజీ, మహాత్మాగాంధీ ప్రపంచప్రముఖులని డా॥ మారేమండ రామారావు అన్నారు. అయన మహాత్ముని నాయకత్వాన సాగిన స్వాతంత్ర్యోద్యమాన్ని నమీక్షించారు.

శ్రీ మడివడిగ బలరామాచారి రచించిన మహాత్ముని చిత్రపటాన్ని సభాధ్యక్షుడు శ్రీ హనుమంతరావు ఆవిష్కరించారు.

ఈ చర్చాగోష్ఠిలో మామిడిపూడి వెంకట రంగయ్య, జె. రామనాథం, సరోజినీ రేగాని, కంభంపాటి సత్యనారాయణ కూడా ప్రసంగించారు.

ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్య మహాత్ముని తత్వాన్ని వివరిస్తూ ఆయన ప్రాతిపదిక విద్యావాది అన్నారు. విద్యాధికి మంచివిజ్ఞానాన్ని సంప్రదాయబద్ధ దృష్టిని ప్రాతిపదిక విద్య కల్పించ గలదని మహాత్ముడు భావించారన్నారు. ఆయనచూపిన త్రోవను దేశంలో విద్యా విధానం పునఃవ్యవస్థీకరింపబడాలని శ్రీ వెంకట రంగయ్య కోరారు.

ప్రజలలో సంపత్తి సమంగా విభజింపబడాలనీ ప్రతి పౌరునికీ సమానావకాశాలు లభించాలనీ గాంధీజీ కోరినట్లు శ్రీ జె రామనాథం చెప్పారు. పారిశ్రామికరంగంలో శక్తిమంతమయిన విభాగం కార్మికులని మహాత్ముడు గమనించారనీ కార్మికులకు ట్రస్టీలుగా కాపిటలిస్టులు పని చేయాలనీ ఆయన భావించారనీ శ్రీ రామనాథం వివరించారు.

భారత స్వాతంత్ర్యాన్ని ప్రబుద్ధ పరచిన మహాత్ముడే మహాత్ముడని శ్రీమతి సరోజినీ రేగాని జోహార్లర్పించారు. మహాత్ముడు మహిళా జనసముద్ధరణ కెంతగానో పాటుపడినప్పటికీ ఈనాటి మహిళల స్థితిగతులంత సంతోషప్రదముగా లేవనీ, మహాత్ముని బోధనలను సరిగా ఇంకా పురుషలోకం మన్నించడం లేదనీ ఆమె అన్నారు.

మహాత్ముడుసత్యవాదిఅనీ, ఆయన ప్రబోధించేది ఇతరులకోసం అని కాకుండా స్వయంగా తనజీవితంలో తన బోధనల్ని ఆయన అమలుపరిచిచూపారని శ్రీ కంభంపాటి సత్యనారాయణ పేర్కొన్నారు.

దేశోద్ధారక గ్రంథమాల నిర్వాహకులు శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

స్వామి రామానందతీర్థ ఉద్బోధ

తిలక్ మెమోరియల్ హాలులో జరిగిన గాంధీజయంత్యుత్సవ సభలో స్వామి రామానంద తీర్థ (ఎం.పి) ప్రసంగిస్తూ తమ డిమాండ్ల సాధనకు శాంతాత్మకాందోళనలకు పూనుకోడం నిరసింపబడాలనీ, ఎక్కడయినా తప్పిదము జరిగినప్పుడు బహిరంగవిచారణ ద్వారానో లేదా న్యాయ విచారణ ద్వారానో తగుచర్య తీసుకొనే అవకాశం ప్రభుత్వానికి వదలాలనీ అన్నారు. ప్రజాశ్రేయస్సుకోసం ఒక్కప్పుడు ప్రభుత్వం చెడునడతను అణచడానికి హింసాత్మక చర్యకు పూనుకోవలసి వస్తున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

గాంధీజీ బోధనానుగుణంగా సమాజ ప్రవృత్తి ఇంకా మారలేదని ఆయన అన్నారు. స్వాతంత్ర్యానంతర భారతదేశాన్ని పరిశీలిస్తే ప్రతి రంగంలోను ఏదో లోపంతో నిరాశ, భయాందోళనలు, ఆత్మవిశ్వాస రాహిత్యం కనిపిస్తున్నాయనీ స్వామిజీ హెచ్చరించారు.

గాంధీజీ జీవితంవిశ్వాసానికి సత్యానికి కావలమైందనీ నేడాయితీ తనలో లేనప్పుడు ఇతరులకు బోధించి లాభం ఉండదనీ ఆయన ప్రస్తావించి గాంధేయాదర్శాలద్వారా సాంఘిక విప్లవానికి కృషిచేస్తున్న ఆచార్య వినోబాభావేను అభినందించారు.

ఈనాటి సంఘటనలను పరిశీలించి చూస్తున్నప్పుడు ముఖ్యముగా ధనమూల మిదంజగత్తని పిస్తున్నట్లే సాగుతున్న ప్రస్తుత ఎన్నికల విధానాన్ని మార్చేటి లున్నదా అని ప్రజలాలోచించాలని స్వామి రామానందతీర్థ అభ్యర్థించారు. శాసనసభలకు అత్యధిక సంఖ్యలోఉన్న పేదవారుకూడా తమ ప్రతినిధుల్ని పంపగలిగి ఉండాలని ఆయన సూచించారు.

మాజీ హైద్రాబాద్ మంత్రి శ్రీ గోపాలరావు ఎక్పోటే కూడ పెట్టడం, దోపిడీ విధానం పూర్తిగా తొలగింపబడాలనీ అప్పుడే దేశం ముందంబడేయగలదనీ పేర్కొన్నారు.

సామ్యవాద రీతి వ్యవస్థగా రామరాజ్యం ఏర్పడాలంటే ఆచార్య వినోబాభావే, జయప్రకాశ్ నారాయణ, ప్రధాని నెహ్రూలు ఒకే వేదిక పైకి రావాలని శ్రీ ఎక్పోటే సూచించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గాంధీజీకి శ్రద్ధాంజలి సమర్పిస్తూ ఖద్దరు కుటీర పరిశ్రమల ద్వారా ప్రజల ఆర్థిక సమభ్యున్నతికి గాంధీజీచేసిన కృషి చాల గొప్పదన్నారు. దళిత జాతుల్ని అందరితో సమానంగా నిలపడానికి, అస్పృశ్యతా నివారణకు అయన చేసిన కృషిని కూడా శ్రీ సుందరయ్య అభినందించారు.

శ్రీమతి జ్ఞానకుమారి పెద్దాకూడా ప్రసంగించారు. శ్రీ జి.వి. చారి కృతజ్ఞత లర్పించారు.

హైద్రాబాదు కార్పొరేషన్

గతరాత్రి ఎగ్జిబిషన్ క్లబ్‌లో హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ వారేర్పాటుచేసిన సామాజిక విందు-కవిసమ్మేళనాలకు గవర్నరు శ్రీ భీమసేనసచార్ ప్రారంభోత్సవం జరిపి గాంధీజయంతి సందర్భంగా సామాజిక విందు ఏర్పరచినందుకు ప్రశంసించారు. సత్యాహింసా సిద్ధాంతాల ద్వారా మహాత్ముని స్ఫూర్తి ప్రపంచాన్ని నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. కవి సమ్మేళనంలో ఉర్దూ, హిందీ, తెలుగు కవులు పాల్గొన్నారు. మహాత్ముని బోధనలను అనుసరించి ఆయన ఆశయానుగుణంగా ప్రవర్తించవలసినదని శ్రీ సచార్ ఉద్బోధించారు. మేయర్ శ్రీ కె.కె. ముదిరాజ్ కృతజ్ఞత లర్పించారు.

సికింద్రాబాదు కార్పొరేషన్

సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శ్రీ నారాయణస్వామి మువ్వన్నె పతాకం ఎగురవేశారు. మహాత్మా గాంధి రోడ్‌లోని గాంధీజీ విగ్రహం అలంకరింపబడింది. రాత్రికి అవిగ్రహం విద్యున్మాలాశోభితం కావించబడింది.

కార్పొరేషన్ కార్యాలయంలో మాజీ మేయర్ శ్రీ ముకుందదాస్ మలానీ గాంధీజీ జీవిత ప్రధాన సూత్రమైన అహింసా, శాంతి సందేశాల వైశిష్ట్యాన్ని వివరించారు. గాంధీజీ గొప్ప రాజకీయ సాంఘిక మత సంస్కర్త అని ఆయన అన్నారు. బాపూజీ తన నిష్కలుష జీవిత పద్ధతులద్వారా తన ఉద్యమానికి ప్రపంచ సానుభూతి సాధించ గలిగారనీ నైతిక రంగంలో బాపూజీ బోధనలకు అత్యున్నతస్థాయి కలదనీ ఆయన పేర్కొంటూ గాంధీజీ భగవద్గీతానుయాయి అయితే నెహ్రూ సాంస్కృతిక ప్రవక్త అన్నారు. గాంధీజీ బోధనలను యీనాడు పలువురు నిర్లక్ష్యపరుస్తున్నందు కాయన విచారం వెల్లడించారు.

పలుతావుల్లో

సనత్‌నగర్ లేబర్ కాలనీలో ఐ.ఎన్.టి.యు.నికి సంబంధించిన ఆస్బెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సు యూనియన్ వర్కర్లు 600మందిచేరి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్‌ఖాన్ అధ్యక్షతన గాంధీ జయంతి జరిపారు.

బొగ్గులకుంటలోని జనార్దన హరిభజన మండలి ఆధ్వర్యాన శ్రీ సి. శ్రీరాములు [అడ్వొకేటు] వినోబా మైదాన్‌లో పతాకాన్ని ఎగుర వేశారు. తరువాత జరిగిన పదయాత్రలో గోపాల్ పి. జోషి, మహేంద్రజీ పాల్గొన్నారు. కీర్తనలు కూడా నిర్వహింపబడ్డాయి.

జాంబాగ్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. బాల్‌రాజ్ పతాక వందనం జరిపారు. అక్టోబరు 5 నుండి 8 వరకూ జరిగే పదయాత్రలో ఇరిగేషన్ మంత్రి శ్రీ జె- వి- నరసింగరావు పాల్గొంటారు. పండిత వినాయకరావు విద్యాలంకార్ నాయకత్వం వహిస్తారు.

ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయంలో జరిగిన గాంధీ జయంత్యుత్సవములో సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి ప్రసంగించారు.

తోపుల్‌బట్టీలోని నాగరీ ప్రచారిణీ అకాడమీ తరఫున ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ శాఖాధ్యక్షులు డా॥ రాం నిరంజనపాండే స్థానికచిత్రకారుడు రచించిన జాతిపిత పటాన్ని ఆవిష్కరించారు- శ్రీ గయాప్రసాద్ శాస్త్రి అధ్యక్షత వహించారు.

నవజీవన బాలికాపాఠశాల, నవజీవన మహిళామండలుల ఆధ్వర్యాన రాజామదన గోపాల్ సచార్ అధ్యక్షతన గాంధీజయంతి జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంఘ డైరెక్టరు కుమారి జమునాబాయి మహిళా విద్య విస్తరించవలసిన ఆవశ్యకతను ప్రస్తావించారు. గాంధీజీ జీవితంనుండి ఎన్నోవిషయాలు నేర్చుకోవాలని ఆమె చెప్పారు. అధ్యక్షులు మాట్లాడుతూ జాతినిర్మాణానికి మహిళల విద్య ప్రముఖపాత్ర వహించగలదన్నారు మండలి అధ్యక్షురాలు శ్రీమతి పేమలతాగుప్త ప్రసంగించిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

హైద్రాబాదు ఖాదీసమితి తరఫున నడుపబడే అంబర్‌చర్ఖా పరిశ్రమాలయములు పాలీబండా, గోలకొండ, హుసేనిఆలమ్, సబ్జిమండి, మలకపేట, చార్కసు, సికింద్రాబాదు, ముషీరాబాదు, యాకత్పురాలలో గాంధీ జయంతి సందర్భమున 24 గంటల అఖండ చర్ఖాయజ్ఞము జరుపబడింది స్వామీ రామానందతీర్థ (అధ్యక్షులు హైద్రాబాదు ఖాదిసమితి) ప్రతి పరిశ్రమాలయములో చర్ఖా యజ్ఞమును ముగించుతూ జాతిపితమహాత్మాగాంధి జీవితము గురించి సంక్షిప్తముగా వివరించారు. చర్ఖా మహత్వమును గురించి వివరిస్తూ ఈ చర్ఖాయే దేశమును దాస్యశృంఖలా బంధనముల నుంచి తొలగించినదనీ, దానినుండియే అంబర్‌చర్ఖా వెడలినదనీ తెలిపారు.

నారాయణగూడా మండల్ కాంగ్రెసు కమిటీవారు గాంధీ జయంతి ప్రభాత ఫేరీతో ప్రారంభించారు. కార్యదర్శి శ్రీ టి పాపారెడ్డి ముందు నడిచారు. నారాయణగూడా బస్తీలో జండావందనము రాష్ట్ర సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు జరిపారు.

సుమిత్రాదేవి,సుశీలావర్మ, విజయలక్ష్మీదేవి, అర్జున్‌కుమార్, కె. వి. నరసింహాచార్యులు ప్రసంగించారు.

"గాంధీ జయంతి" ఉత్సవ సందర్భముగా మహేశ్వరంలోని జూనియర్ బేసిక్ స్కూల్‌లో ఉపన్యాసములు, సభలు జరుపబడినవి.

పంచాయతీ కమిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ అధ్యక్షత వహించారు. "గాంధీ వారము" జరుపుటకు కూడ పౌరులు దృఢ నిశ్చయులైనారు. గాంధీజీ చిత్రపటమునకు పూజ జరుపబడినది. తరువాత ప్రార్థన జరుపబడినది. శ్రీ వి. దుర్గాప్రసాదరావు (ఉపాధ్యాయులు) అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ పి. కృష్ణమూర్తి గాంధీజీ బాల్య దశ, దేశసేవను గురించి ప్రసంగించారు. శ్రీ శివనారాయణ (ప్రధానోపాధ్యాయులు) సర్వోదయ సిద్ధాంతములు గ్రామసేవను గురించియు, ప్రాథమిక విద్యా ప్రవేశమును గురించి తెలిపారు.

ముస్తాబాద్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉదయం విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ఊరేగింపు తీసిరి. శ్రీ పి. రామచంద్రయ్య (ప్ర. ఉ) జాతీయ పతాకము ఎగుర వేసిరి.

వనపర్తి మండల కార్యాలయ ప్రారంభోత్సవము, టి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎం.చిరాగలీచేగాంధీజయంతి సందర్భమున జరుపబడినది. మండలాధ్యక్షులు సయ్యద్ రహీము జండా వందనము గావించిరి. చిరాగలీ తమ ఉపన్యాసములో జాతిపిత గాంధీగారి సిద్ధాంతములను జ్ఞప్తికి తెస్తూ, ప్రస్తుత పరిస్థితుల రీత్యా వాటిని ఆచరణ యోగ్యముచేయు అవసరములను వివరించారు.

సికింద్రాబాద్‌లోని సత్యనారాయణ మందిరమండలకాంగ్రెసుకమిటీ ఆధ్వర్యానగాంధీ జయంతిసందర్భంగా నిన్న ఉదయం ప్రభాత ఫేరీ అనంతరం ఎం. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎం. ఆగయ్య జండావందనం జరిపారు. (నేడు శివ తేదీ) మంత్రి శ్రీ మెహిదీనవాజ్‌జంగ్ పదయాత్ర జరిపారు.

ప్రజలు, సంస్థలు తమ తమ సమస్యలను లిఖిత పూర్వకముగా మంత్రికి అందజేశారు.

అమర్‌చింత గ్రామములో మహాత్మాగాంధీగారి జయంతి ప్రభాతఫేరీతో ప్రారంభించబడింది. జండావందనము ఊరేగింపు వీదలకు అన్న దానములు జరుపబడినవి. సభకు శ్రీ ఆర్. రఘుపతిరెడ్డి దేశాయి అధ్యక్షత వహించి గాంధీ జీవిత చరిత్రను సమగ్రసారాంశమును విశద పరిచిరి.

గృహనిర్మాణాలపై ధనం తగ్గింపు

చవుక ఇండ్లనిర్మాణం పట్ల శ్రద్ధ వహించాలని శ్రీ కె.సి. రెడ్డి ఉద్బోధ

డార్జిలింగు, అక్టో 3

ద్వితీయ ప్రణాళికలో గృహనిర్మాణ కార్యక్రమాలక్రింద కేటాయించిన సొమ్మును 120 కోట్ల నుండి 84 కోట్లకు తగ్గించే అవకాశం ఉందని వర్కు. గృహ నిర్మాణ పథకాలాశాఖమంత్రి శ్రీ కె.సి. రెడ్డిమొన్న యిక్కడప్రారంభమైన గృహనిర్మాణ మంత్రుల తృతీయ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ అన్నారు.

చేతికి వచ్చే సొమ్మును పవిధంగా సద్వినియోగపరచాలో ఆలోచించవలసిందిగా ఆయన కోరారు.

ప్రణాళిక మొదటి మూడేళ్ళలో గృహనిర్మాణం, మురికివేటల నిర్మూలన పథకాల క్రింద సుమారు36కోట్లు ఖర్చు కాగలదని ఆయన అంచనా వేశారు.

"ద్వితీయ ప్రణాళికలో కేటాయించే 84 కోట్లు ఖర్చు కావాలంటే రాష్ట్రాలు ఇప్పటివలె ఏడాదికి 12 కోట్లు కాక ఏడాదికి సగటున 24 కోట్లు వెచ్చించవలసి ఉంటుంది. ఈ కారణంచేత వచ్చే రెండేళ్ళలో రాష్ట్రాలు తమ వార్షిక ప్రణాళికలలో గృహనిర్మాణానికి అధిక ప్రాముఖ్యత యివ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు. 84 కోట్లూ వాస్తవంగా ఖర్చు అయ్యేట్టు చూసే నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వాలచేత అంతకు ఎక్కువగా అంటే 100 కోట్లు లేదా 120 కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టులను మంజూరు చేయించాలనే ఆలోచన పరిశీలనలో ఉందని కేంద్ర మంత్రి చెప్పారు.

ఉన్న డబ్బుతో వీలైనన్ని ఎక్కువ యిళ్ళు కావాలంటే, చౌకరకం యిళ్ళు కట్టడమే మార్గమని శ్రీ కె- సి- రెడ్డి ప్రస్తావిస్తూ నిజానికి చౌకరకం యిళ్ళు కట్టడం అంటే ఎంతో కష్టమనీ అయినా ఈ సవాలును మనం ఎదుర్కొనితీరాలనీ అందుకనే రాష్ట్ర ప్రభుత్వాల తాలూకు గృహనిర్మాణ శాఖలలో ఒక సాంకేతిక బృందాన్ని గూడా ఏర్పాటు చేయాలనీ సూచించారు.

మురికివేటల నిర్మూలన పథకాల విషయంలోగూడా ఇదే సూత్రాలు వర్తింపజేయాలని ఆయన అన్నారు. స్వల్పాదాయ వర్గాలు మామూలు పక్కా ఇళ్ళకు యిచ్చే అద్దెకంటే అనగా 12 5 రూపాయలకంటే బాగా తక్కువ అద్దెకు మురికివేటలలో నివసించేవారికి పారిశ్రామిక కార్మికులకు చౌకరకం యిళ్ళు కట్టించి యివ్వాలని కేంద్ర గృహ నిర్మాణశాఖ సూచించిందని శ్రీ రెడ్డి తెలిపారు.

స్వల్పాదాయ వర్గాల గృహనిర్మాణ పథకం కింద ఋణాలకోసం చాలామంది ఎగబడుతూ ఉండడంవల్ల,గృహనిర్మాణ వ్యయంలో నూటికి 80 వంతులు బదులు నూటికి 60 వంతులు మాత్రమే ఋణం యిస్తే బాగుంటుందేమో ఆలోచించవలసిందని ఆయన సభ్యులను కోరారు

గృహనిర్మాణ కార్యక్రమాలను, మురికి గూడాల నిర్మూలన కార్యక్రమాలను అమలుజరపడంలో సాంఘిక, స్వచ్ఛంద సంస్థల సహాయాన్ని పొందాలా వద్దా అనే విషయం పరిశీలించాల్సిందిగా కూడా ఆయన కోరారు.

గృహ నిర్మాణశాఖకు, కార్పొరేషన్లకు, లోక్షలకు ఆచరణరీత్యా పూర్తి అధికారాలు యివ్వాలని ఆయన సూచించారు.

.....

తపాలశాఖోద్యోగిపై బర్తరఫ్ ఉత్తర్వులు రద్దు

వరంగల్ డివిజన్‌కు చెందిన శ్రీ సాబాజీరావు కేసుపై సర్కిల్ డైరెక్టర్ తీర్పు

హైద్రాబాద్, అక్టోబర్ 3

వరంగల్ డివిజనల్ సూపరింటెండెంట్ (తంతి తపాలాశాఖ) చే బర్తరఫ్ చేయబడిన ఉద్యోగి శ్రీ సాబాజీరావును తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఉత్తర్వు చేస్తూ హైద్రాబాద్ సర్కిల్ తంతి తపాలాశాఖ డైరెక్టరు బర్తరఫ్ ఆర్డర్లను రద్దు చేశారు.

శ్రీ సాబాజీరావు వరంగల్ డివిజన్ ఆలిండియా తంతి తపాలాశాఖ మూడోతరగతి ఉద్యోగుల యూన

విరిగిన మోకాలును అతికే పరికరం

మాస్కో, అక్టో 3

మోకాలి ఎముక విరిగితే అనేక వారాలపాటు మంచంమీద వుండనవసరంలేకుండా దానిని త్వరగా అతికే ఒక కొత్త పరికరాన్ని ఒక లిథువేనియన్ శస్త్రవైద్యుడు కనిపెట్టాడు. విరిగిన మోకాలి ఎముకలను సర్జి దానిపై యీ పరికరాన్ని అమర్చినట్లయితే కొద్దిరోజుల తరువాత ఎముక అతుక్కుంటుంది. రోగి ఆస్పత్రిలో 4 లేక 5 రోజులుంటేచాలు. పరికరాన్ని తీసివేసిన తరువాత రోగి నడవగలడు. తరువాత కొద్దిరోజుల్లో పూర్తిగా బాగవుతుంది.

జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ & స్లీన్ వ్యాధులకు

ప్రతి నెల కార్యక్రమము

మా ఖాతాదారుల సౌలభ్యము, లాభము కొరకు మా డాక్టరు ఈక్రింద తెలుపబడిన ప్రదేశములలో చాటి ఎరుట నమోదు చేయబడిన వేళల యందు సంప్రదింపులకు దొరుకగలరు.

గమనిక: ప్రతి ప్రదేశమందు సంప్రదించవలసిన వేళలు } ఉ॥ 9-0 గం॥ నుండి 11-0గం॥వరకు సా॥ 3- గం॥ నుండి 5 గం॥ వరకు

స్థలము.	తేది.	అడ్రసులు
నెల్లూరు	6 ఉదయం	అజంతా కేఫ్, ట్రంక్‌రోడ్.
సికింద్రాబాదు.	8 ,,	తాజ్‌మహల్ హోటల్ సరోజినీదేవి రోడ్.
హైదరాబాదు.	9 ,,	తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.
తెనాలి.	12 ,,	కన్యకాపరమేశ్వరి సత్రము.
గుంటూరు.	14 ,,	మెసర్స్: మెడికల్ స్టోర్స్, కొత్తపేట.
మచిలీపట్నము.	16 ,,	మెసర్స్: ఆనంద్ ఫార్మసి, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్.
రాజమండ్రి.	19 ,,	మెసర్స్: ఈశ్వర్‌దాస్ అండ్ కో జండుకంపెని ఏజంట్లు 3/101. ఇన్నీస్‌పేట.
భీమవరం.	20 ,,	మెసర్స్: ప్రసాద్ సన్స్ అండ్ కో, కెమిస్ట్సు.
జంషడ్‌పూర్, 15 తేది ఉ॥ 9-0 నుండి 11-0 గం॥ సా॥ 4-0 నుండి 6-0 గం॥		సిటిమిస్ట్సు సకోహి.
ఖరగ్‌పూర్. 4 వ తేది ఉదయం, సాయంత్రం.		మెసర్స్: యువైటెడ్ మెడికల్ స్టోర్స్ కెమిస్ట్సుఅండ్ డ్రగ్గిస్ట్సు, యన్. టి. ఇ. 155, రైల్వే మార్కెట్.

జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్స్

బ్రాంచీలు:

గుండా కృష్ణమూర్తి బిల్డింగ్, 17/329, నాగేశ్వరరావు పంతులురోడ్ P.O. గాంధినగర్, విజయవాడ-2.

ఓరుగంటి వారివీధి విజయనగరం సిటి, 132/1, హారిసన్ రోడ్, కలకత్తా.

రేడియో

హైదరాబాద్-ఎ

ఆదివారం, అక్టోబర్ 5

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమ వివరణ (తెలుగు, ఉర్దూ), 6 40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 హిందూస్థానీ గాత్ర సంగీతము, 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (జూనియర్లకు), 8-00 హైదరాబాద్ బి వలె 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ బి వలె, 9-00 పిల్లల కార్యక్రమం (హిందీ), 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 1-00 హైదరాబాద్ బి వలె, 1-30 సుగమ్ సంగీత్ (భ), 1-50 హైద్రాబాద్ బి వలె, 2-00 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 హైద్రాబాద్ బి వలె, 6-15 నగరవాణి, 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 కన్నడ శ్రోతలకు లలిత సంగీత్ (భ), 7-30 హైదరాబాద్ బి వలె, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-50 సుగమ్ సంగీత్ (భ), 9-00 హైదరాబాద్ బి వలె, 9-15ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వలె, 9-45 యుగళ గానమ్ (భ), 10-00 హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు- ఎ వలె, 7-00 తె-వా. 7-15 హైదరాబాద్ ఎ వలె, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాదు ఎ వలె, 8-30 సంస్కృత కార్యక్రమం: అమరవాణి (విజయవాడ నుండి రిలే) 8.45 ప్రసారసమాప్తి. (ప్రసారము 1 తరువాయి) 9 00 వి.ఎస్.అనంతరావు వీణ, 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు-ఎ వలె, 1-00ఆకాశవాణి వాద్యబృందం (విజయవాడనుండిరిలే 1-30హైదరాబాద్ ఎ వలె,1-50తె-వా, 2-00 బాలవినోదం పిల్లల కార్యక్రమము, రారండోయి, పారిజాతం నాటిక, హాస్యతరంగాలు, కాటామీద పొట్టి బావ, బాలవాణి, పాటనేర్చుకోండి, మీఉత్తరాలు,పుట్టిన రోజు జేజేలు, ఏదీ విందాం, 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలు బుర్రకథ, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15గ్రామస్థులకార్యక్రమము- కృషీవలుని లేఖలు, 7-30 చిత్రసీమ (భ), 8-00 వి.ఎస్. అనంతరావు వీణ, 8 30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 పదాలు, జావళీలు, 9-30 రసమయి: సారస్వత కార్యక్రమము ఆధునిక కావ్యాలలో కవి సమయాలు ప్రసంగము, 9-45 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. 6-35 ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని, త్యాగరాజసంకీర్తనలుఎం బాలమురళీ కృష్ణ,బృందం, 7-00 తె-వా, 7-15 ఎస్, శ్రీనివాసరావు (ఎ-భ), 7-45 హైదరాబాద్‌నుండిరిలే, 8-00ఆం-వా 8-15 హిం-వా, 8-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము, వేదపఠనము కప్పగంతుల వెంకటేశ్వర శాస్త్రి. సహపాఠి, స్వీయకవిత: ఆర్. శ్రీనివాస రాఘవాచార్య. 9-45 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 మద్రాసు నుండి రిలే. 1-30 ఎ ఐ ఆర్ రికార్డులు (ఎ-భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ నుండి రిలే, 3-00 శ్రీ రంగం గోపాల రత్నం, అన్నవరపు రామస్వామి:వయొలిన్, క్రొవ్విడి హనుమంతరావు: మృదంగం, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తావిశ్లేషణ సమీక్ష, 7-40 లలిత సంగీతం: వైఫణిభూషణాచారి, 8-00 సరోజిని కుమారస్వామి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ (భ), 9-00 ఆం-వా 9-15 లలితసంగీతం: వైఫణిభూషణాచారి, 9-30 హైద్రాబాద్‌నుండి రిలే) 9-45 టి.ఎస్. రాజరత్నంపిళ్ళై:నాదస్వరం (భ). 10-00 సరోజిని కుమారస్వామి: పదాలు, జావళీలు, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

.....

లారీక్రిందపడి దుర్మరణం

విజయనగరం, అక్టో 3

ఈఉదయం ఇక్కడి మునిసిపల్ పరిహద్దులవద్ద ఒకలారీక్రిందపడి మునిపల్ మేస్త్రీ శ్రీ ఎ. రామమూర్తి (40) చనిపోయారు.

నేటిధరలు

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, అక్టోబరు 3

120 - సేర్లు.	వల్లఒక్కంటికి	
కొడ్డువియ్యం	58-8-0	59-0-0
వెంబర్లు కొ॥	60-0-0	61-8-0
సాంబర్లు కొ॥	6[illegible]-0-0	68-0-0
మూకలు	35-0-0	44-0-0
వరంగల్ సా॥పా	60-8-0	72-0-0
కందులుపెద్దవి		63-0-0
కందులు చిన్నవి	58-0-0	60-0-0
మినుములు	49-5-0	50-6-0
సెనగలు	54-0-0	56-6-0
తెల్లం	45-0-0	52-0-0
పెసర్లు కొ॥	55-6-0	57-0-0
తెల్లజొన్నలు	41-0-0	43-0-0
పచ్చజొన్నలు	39-0-0	39-8-0
మిరపకాయలు	170-0-0	215-0-0
పసుపు	57-0-0	58-0-0
పుల్లిగడ్డ కొ॥	21-0-0	27-0-0
చింతపండు కొ॥	60-0-0	75-0-0
నల్లవులువలు		65-8-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
పద్దలు శోధన్ శక్కర	(సం॥18)	105-8-0
పెద్దకందిపప్పు	80-0-0	85-0-0
చిన్నకందిపప్పు	70-0-0	78-0-0
సెనగపప్పు		70-0-0
పెసరపప్పు	80-0-0	81-8-0
మినుపపప్పు		70-0-0
లంకపిండి		7[illegible]-0-0
ఆముదాలు	61-8-0	62-8-0
12 సేర్ల మణుగు		
అల్లం	7-8-0	8-0-0
మెల్లిగడ్డ	11-0-0	18-8-0
పల్కుమానె		18-8-0
ఆలుగడ్డలు		4-14-0

కూపకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

.....

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైదరాబాదు. అక్టోబరు 3

బంగారం		107- 0-0
అశోక్ పీపులు		107- 8-0
నవరత్న		71- 8-0
వెండి	100 కి	186- 8-0
చిల్లర	తు.కి	1-14-0

మార్చిలోనాటకోత్సవం, వచ్చేఅక్టోబర్‌లో చర్చాగోష్ఠి

కేంద్ర సంగీత నాటక అకాడమీ కార్యవర్గం సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

జానపద సంగీతం,నృత్యం, నాటకం గురించిన్యూఢిల్లీలో వచ్చేడాది అక్టోబరులో ఒక చర్చాగోష్ఠి జరుపుతారు.

సంగీత నాటక అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు, జనరలు కౌన్సిలు ఇటీవల యిక్కడ సమావేశమై ఈచర్చాగోష్ఠి జరుపాలని నిర్ణయించాయి. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, అకాడమీ అధ్యక్షుడు అయిన డా॥ పి. వి. రాజమన్నారు సమావేశానికి అధ్యక్షత వహించారు. చర్చాగోష్ఠికి సంబంధించిన వివరాలను నిర్ణయించడానికి అకాడమీ ఈక్రింది సభ్యులతో కూడిన ఒకసంఘాన్ని నియమించింది:- డా॥ ఎస్- ఆర్- రాయ్, ప్రొఫెసర్ జి-డి- సోఫి, డాక్టరు జి-డి- వ్యాస్, శ్రీ బి-ఎస్- గోస్వామి, ప్రొఫెసర్ పి. సాంబమూర్తి.

1959 మార్చిలో ఒక నాటకోత్సవం కూడా జరుగుతుందని నిర్ణయించబడింది.

ఈ ఏడు మార్చి-ఏప్రిలులో అకాడమీ జరిపిన నృత్యగోష్ఠి సిఫార్సులను పరిశీలించడానికి ఎగ్జిక్యూటివ్ బోర్డు ఒక కార్యాచరణ సంఘాన్ని నియమించింది.అందులో ఈక్రిందివారుసభ్యులు: శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ, డాక్టరు వి- రాఘవన్, శ్రీమతి రుక్మిణీదేవి, డాక్టరు డి-జి- వ్యాస్.

అకాడమీ పరిష్కృత నిబంధనావళినికూడా సమావేశంలో ఖరారు చేశారు. ఉజ్జయిన్‌లో నవంబరు 17 నుంచి 29 వరకు జరిగే కాళిదాస సమారోహంలో నృత్యనాటకాలను,నాటకాలను ప్రదర్శించేందుకు బోర్డు 10,000 రూపాయల విశాళం మంజూరు చేసింది.

పార్లమెంటు అంచనాల సంఘం సిఫార్సులను పరిశీలించి, వచ్చే అయిదేళ్ళలో సంగీత నాటక అకాడమీ అనుసరించదగు కార్యక్రమాన్ని రూపొందించడానికి ఒక కమిటీని నెలకొల్పే అధికారాన్ని అధ్యక్షునికి ఇస్తూ తీర్మానించారు.

అకాడమీ దగ్గరనుంచి ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థల నిర్వహణను సమీక్షించే నిమిత్తం జనరలు కౌన్సిలులోని కొందరు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించడానికి అధ్యక్షునికి అధికారం యిచ్చారు.

విద్యార్థి ఒక్కంటికి నాల్గురూపాయ లివ్వాలి

గుంటూరు జిల్లా ఎయిడెడ్ సెకండరీస్కూళ్ళసంఘం అభ్యర్థన

(స్వ. వి.)

గుంటూరు, అక్టో 3

గుంటూరుజిల్లా ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ళ సంఘం సాధారణ సభా రెండవ సమావేశం శ్రీ ఏకా ఆంజనేయులు అధ్యక్షతన సమావేశమై ఉచిత విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఫలితంగా ప్రభుత్వం వారు విద్యార్థి ఒక్కంటికి నష్టపరిహారంగా క్రింది తరగతులలో ఇస్తున్న 2-12-0 ఏవిధానాచాలటం లేదనీ, ఆర్థిక పతనానికి దారితీయటం తప్పితే వేరే చెప్పుకోదగినది ఏదీకనబడటం లేదనీ, ఇదిచాలా విచారకరమైన సంగతిఅని అభిప్రాయ పడటం జరిగింది.

ఇదేపరిస్థితి గనుక ఇంకా కొంతకాలం ఉండటం జరిగితే అనేక విద్యాసంస్థలు మూసివేయబడే స్థితికి రాగలవనీ, గాన ఏ సంస్థకు నష్టం కలుగకుండా ఉండగలందులకు విద్యార్థి ఒక్కంటికి రు- 4 ఇవ్వబడాలనీ విజ్ఞాపన చేశారు.

శ్రీయుతులు టి. నాగభూషణం, కె. ఎస్. కృష్ణమూర్తి, ఎం. నరసింహారావు ఉపన్యసించారు.

ఉచిత విద్యా విధానంక్రింద ఇవ్వబడుతున్న నష్టపరిహారం బకాయలు వెంటనే ఇవ్వబడాలనీ, లేకపోతే అసలే ఆర్థికంగా దెబ్బతింటున్నవిద్యాసంస్థలకు తీరని ప్రమాదం వస్తుందనీ పలువురు తమ ఉపన్యాసాలలో వెల్లడించారు.

వివిధ రకాలయిన ఖర్చులను భరించటానికి వీలుగా విద్యాసంస్థలకు ముందుగా నష్టపరిహారం ఇవ్వగలందులకుగల పద్ధతిని పరిశీలించుమనీ, పై తరగతులలో ప్రస్తుతం పిల్లలుఇస్తున్న ప్రామాణికమైన జీతాలను నూటికి 20 వంతున పెంచటానికి అనుమతి ఇప్పించవలెననిప్రభుత్వాన్నికోరారు.

విద్యార్థి సాహితీ సమావేశం

మెటుపల్లి, అక్టో 3

స్థానిక ఉన్నత సాంకేతిక పాఠశాలలో విద్యార్థి సాహితీ సమావేశము ఏర్పరచబడినది. దీనికి అధ్యక్షులుగా శ్రీ రామ్‌సింగ్ [ప్రి-ఉ], కార్యదర్శిగా శ్రీ ఎం ఏ రహీమ్ [స-ఉ] సహాయకార్యదర్శిగా శ్రీ లక్ష్మీ నరసింహారావు [స-ఉ], యితర కార్యవర్గ సభ్యులు ఎన్నుకొనబడిరి. సాహితీ సమావేశ ప్రారంభోత్సవం సెప్టెంబరు 21న శ్రీఉస్మాన్‌ద్దీన్ [ప్ర-ఉ ఉన్నత పాఠశాల కోరుట్ల] అధ్యక్షతన జరుపబడెను.

విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ యన్. గంగారాం [9వ తరగతి] కృతజ్ఞతాభివందనములతో సభ ముగించబడినది.

ఉన్నతపాఠశాల ఎన్నికలు

మహబూబ్‌నగర్, అక్టో 3

స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘము ఎన్నికలు జరిగినవి. విద్యార్థి సంఘ అధ్యక్షుడుగా శ్రీ పడమర బుచ్చారెడ్డి ఎన్నికయినారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ మహబూబ్‌ఖాన్, కార్యదర్శిగా శ్రీ చెన్నయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ ప్రతాపరెడ్డి, కోశాధికారిగా శ్రీ నీలె ఎన్నెస్టు ఎన్నికయినారు సభాధ్యక్షత వహించిన శ్రీ అచ్యుతరెడ్డి ఉపన్యసిస్తూ విద్యార్థులు సంఘీభావంతో నిస్వార్థముగా స్వదేశ వేష భాషాభిమానమును నెరపవలెనన్నారు.

నేటి రాత్రి నేటి రాత్రి

శోభనాచల

"తెలుగుఝాం"

తా: నాగేశ్వరరావు, అంజలి, కన్నాంబ, రేలంగి తదితరులు.

మినర్వా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

(CIMA)

నేటి రాత్రి నేటి రాత్రి

వినోద ప్రొడక్షన్స్

* మహాదేవి * (తెలుగు)

తా: సావిత్రి, ఎమ్ ఎన్. రాజం. చంద్రబాబు.

రహత్‌మహల్ ముషీరాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00. మరియు 9-30 గం॥

మరియు భారత్ టాకీస్ భువనగిరి.

[Cima] పూర్ణా విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి

ఏక గ్రీవముగా పొగడబడుచున్న అద్భుత చిత్రము. మిక్కిలిని కవ్వించి నవ్వించు కమ్మని చిత్రము. గేవాకలర్ నృత్యములతో నిండిన

ఫిల్మిస్థాన్ వారి

హంభి-కుచ్-కమ్-సహీ

తా॥ అమిత, రంజన్, సుమిత్ర, మంజు, రాజ్‌కిషోర్.

దిల్‌షాద్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు; 3-30, 6-30 మరియు 9-30 గం॥

(CIMA) ఫిల్మిస్థాన్ రిలీజ్.

ఇంపైన 8 వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్ వారి

* ఘర్ సంసార్ *

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్, షమ్మి. బేబిదేవికా, జానీవాకర్.

నిర్మాత: ఎ. ఎ. నదియద్‌వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం రవి

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్.

విజయవంతమైన 14 వ వారము

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ, రాజసులోచన.

సాగర్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు; 2-30, 6-0, 9-30 గం॥

మరియు, మార్కండేయ - వరంగల్. రామాటాకీస్ - కొత్తగూడెం.

హనుమాన్ - రాయ్‌చూర్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్. రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

భారతదేశము గర్వించగల స్త్రీ శక్తి, కీర్తి. మీ కుటుంబములకు అద్భుతమయిన ఆకర్షణ.

పద్మినీ పిక్చర్స్ (మద్రాస్)

* సుహాగ్ *

(నృత్యములు గేవాకలర్‌లో గలవు)

తా॥ టి. రాజకుమారి, జమున, శివాజీ గణేశన్

లిబర్టి & యాకుత్‌మహల్

హైద్రాబాద్. (బషీర్‌బాగ్) హైద్రాబాదు. (యాకుత్‌పుర)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Cima) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

ఎసిసి సిమెంటు కంట్రోలు ధరకు కావలసినంత లభిస్తోంది!



పెర్మిట్లు కావాలన్న బాధ ఏమీ లేదు

20 సంచుల ఎ. సి. సి. సిమెంటుతో మీ స్థిరాస్తిలో చాల కాలము ఉండే పనులు ఎన్నో చేయగలరు.

ఉదాహరణకు:

20 సంచుల ఎ.సి.సి. సిమెంటుతో అయే కొన్ని పనులు

3 గదుల యింటి నేలకు గచ్చు (650 చ॥అ॥) లేక

3 గదుల యింటి గోడలకు ప్లాస్టరు (1300 చ॥అ॥) లేక

50' పొడవు, 8' వెడల్పు, 3½" మందములో కాళు వెళ్లటకు మార్గము లేక

45' పొడవు, 4'8" ఎత్తు ప్రహారీ గోడ లేక

6' ఎత్తు, 4" చదరముగా 135 అచ్చుపోసిన కంచె స్తంభములు లేక

వంటింటిని ఆధునికము చేయుటకు వండుకుండుకు తిన్నె, గోడలో అలమారులు, మురికినీరు పోయే ఒక కుండు, మొదలైనవి.

ఇంకా వివరములకు మరియు ఉచిత సారిఫికేట్ సలహాకు

యీ ఎడ్రసుకు వ్రాయండి:

కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, 9, మౌంట్ రోడ్, మద్రాసు.

అసోసియేటెడ్ సిమెంట్ కం. లి.

సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ఎసిసి సిమెంట్ — స్వాతంత్ర్య ఉద్యమపు ఒక తయారు

జాతీయ వైతాళికుడు

శ్రీ ఉన్నవ వారికి రచయితలజోహార్లు

(స్వ వి)

గుంటూరు, అక్టో 3

గుంటూరుపట్టణ కాంగ్రెసుసంఘం ఆధ్వర్యాన స్వర్గీయ శ్రీ ఉన్నవ లక్ష్మీ నారాయణ పంతులు మృతికి సంతాపాన్ని తెలపటానికి సెప్టెంబరు 29 వ తేదీన పౌరసభ జరిగింది శ్రీ ఫ్రాంక్లిన్ రాంమహమ్మద్ అధ్యక్షత వహించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు స్వాగతవచనాలు పలికారు.

శ్రీ పొత్తూరు రామచంద్రరావు మాట్లాడుతూ, శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి ఆత్మ శాంతించాలి అంటే శారదాని సేవనం దినదినాభివృద్ధి పొందాలని అన్నారు.

శ్రీ షాదర్ మొహద్దీన్ సాహెబ్ మాట్లాడుతూ, ప్రపంచానికి మార్గం చూపించేవాళ్ళు మానవ సేవ చేసే ఉత్తమ పురుషులు ఎన్నడూ మరణించరని తమ ఖురాన్ గ్రంథంలో ఉన్నదని తనుక శ్రీ పంతులు గారు మరణించలేదనీ, శ్రీ పంతులుగారు అల్పసంఖ్యాకులకు ఎంతో పాటుబడ్డారనీ అన్నారు

గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో కాంగ్రెసుప్రచారంచేయటానికి ఏర్పడిన "కాంగ్రెసు ప్రచారక్" శ్రీ సవరం నాగేశ్వరరావు మాట్లాడుతూ పంతులుగారు ఉన్నత శ్రేణికి చెందిన మహావ్యక్తి అని, పదవుల వాంఛించని వ్యక్తి అని అన్నారు

శ్రీ వి రమణారావు ప్రసంగిస్తూ "మాలపల్లి" నవల పంతులుగారి జీవితానికి ప్రతిబింబంఅనీ, ఆయన జ్ఞాపకార్థం ఒక స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని అన్నారు.

శ్రీ శిష్టా సోమయాజులు ప్రసంగిస్తూ మహానాయకుల లక్షణాలు శ్రీ పంతులుగారిలో ఉన్నవనీ, ఆయన కళంకరహితుడైన మూర్తి అనీ అన్నారు.

పల్నాడు ఖద్దరుస్టోర్సు ప్రొప్రయిటరు శ్రీ పి సీతారామయ్య ప్రసంగిస్తూ పల్నాడుతాలూకాలో పంతులుగారుజరిపిన పుల్లరిపత్యాగ్రహం విస్మరించరానిది అని అన్నారు.

అనంతరం సంతాప తీర్మానాన్ని పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు చదివి ప్రవేశపెట్టారు. దాన్ని శ్రీ జి వి. రమణారావు బలపరిచారు.

స్మారకచిహ్నాన్ని నెలకొల్పాలనీ, అందుకు అందరూ సహకరించాలనీ ఆ తీర్మానంలో తెలియచేయబడినది.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారి మృతిపట్ల గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రావిపాటి అంజనేయులు ఒక సంతాప ప్రకటన చేస్తూ ప్రముఖ జాతీయవాది, సంస్కరణాభిలాషి, దేశభక్తుడు, ఉత్తమ సాంఘిక సేవకుడు, జాతీయోద్యమములందు అగ్రశ్రేణియందు నిలచి, అనవరతము అకుంఠిత సేవ యొనర్చిన మహనీయుడు, రచయిత అయిన శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారిమృతి మన దేశానికొక తీరని లోటు అన్నారు. ఉత్తమ ప్రజాసేవకులలో ఒకరు. ఉత్తమ జాతీయాగ్రగణ్య నాయకమణ్యులలో ఒకరైన పంతులు గారు అజన్మాంతము పంథసేవయందే నిమగ్నులై రైతులకు శారదానికేతనమే చిహ్నము. వారిచే రచియించబడిన మాలపల్లి నవల ఆంధ్ర సాహిత్య రంగములో అత్యుత్తమస్థానము పందుకొన్నది వారిచ్చిన సందేశము, వారునడచిన దివ్యపథము మనము నాచరించి, మన భారతదేశం వారాశయానుసారంగా తీర్చిదిద్దవలసియున్నది. వారికివే మా జోహారులు అని ఆయన అన్నారు.

నవోదయ సమితి సంతాపసభ

ముస్తాబాద, అక్టోబరు 8

స్థానిక నవోదయ సమితి పక్షమున సెప్టెంబరు 29వతేదీసాయంత్రం ప్రముఖ రచయిత శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ మృతిపట్ల సంతాపసభ జరిగినది సమితి అధ్యక్షులు శ్రీమాన్ సల్లాన్ చక్రవర్తి వేదాంతాచార్యులు 'ఉన్నవ' గారి జీవిత చరిత్రను, సాహితీవ్యాసంగమును మరియు వారి బహుముఖ ప్రజ్ఞాపాటవమును తెలిపిరి. వారి "మాలపల్లి"లోని కొన్ని సన్నివేశములకును వారి జీవితమునకు పోలికలు చూపిరి. కొన ఊపిరివరకు గూడా వారు సాహితీసేవ జేసినారనుటకు వారు తిక్కనసుగూర్చి వ్రాయుచున్న కావ్యమే తార్కాణమనిరి గాంధీజి అడుగుజాడల్లో నడచి ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించిన 'ఉన్నవ' మనను విడచి దివికేగుట తీరని లోటనిరి

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ బి-అచ్యుతరాజు మాట్లాడుచు సామాన్యముగా పాఠకుడు ఒకఉత్తమ రచయిత రచనల్ని చదివిన తరువాత అతనిపై సద్భావమును వహించి ఆ రచయితను తన కళ్ళారా చూచి అతని రచనల్ని ఆయన నోటివెంట వెలువారా వినవలెనని కుతూహల పడుచు బ్రతికి యుండి వచో పనాడో ఒనాడు కోరికతీరుననే ఆశతో నుంటాడు. కాని ఈనాటితో మనకు ఉన్నవవైగల ఆశ అడియాసయైనది. ఇక మనకర్తవ్యముల్లో వారి రచనల్ని చదివి తృప్తిపడడము, అముద్రితాల్ని ముద్రింపజేయడమని, ఇందుకు ప్రభుత్వమును పూనుకొనునట్లు జేయవలెననిరి.

సమితి సహాయ కార్యదర్శి శ్రీ జి-చంద్రమౌళి మాట్లాడుచు బ్రతికియుండగా పట్టించుకోనకుండుట, చచ్చిన పిదప సంతాపసభలు చేయుట మన ఆంధ్రుల లక్షణమని ఇంతగా చెప్పుకొనేవారి 'మాలపల్లి' [20] సంవత్సరిదపగాని రెండవ ముద్రణ చేసినోళే దని దీనినిబట్టిచూడ వారి రచనలపైన ఆంధ్రులెంతటి మమకారమును చూపిరో తెలియగలదని, ఇప్పుడా గ్రంథమును ప్రముఖ శాఖల్లోకి అనువదింపజేయించెదమనుట స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డిగారికి మృతి తరువాత 5000 బహుమానం వస్తే ఎంత సంతోషించారో ఇప్పుడు ఉన్నవ గూడా అంతే సంతోషిస్తాడని అనిరి.

కీ॥ శే॥ ఉన్నవ లక్ష్మీనారాయణ గారి ఆత్మశాంతికి రెండు నిమిషముల పాటు మౌన ప్రార్థన జరిగినది.

పిఠాపురం సభలో జోహార్లు

పిఠాపురం, అక్టోబర్ 3

పిఠాపుర సాహిత్య సమ్మేళనము ఆధ్వర్యాన మహాపురుషుడు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణఅస్తమయానికి సామూహిక సభ జరిగింది. శ్రీ దర్భారాంపా అధ్యక్షత వహించారు.

శ్రీ అవంత్స సోమసుందరి సభను ప్రారంభిస్తూ "శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు నవయుగవైతాళికుడు వైతాళిక శబ్దార్థానికి కొద్ది మంది మాత్రమే అర్హులు. కందుకూరి వీరేశలింగము, గిడుగు రామమూర్తి, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగార్ల కోవకు చెందినవాడాయన. సాహిత్య రంగంలో ఇట్టివారికే వైతాళిక శబ్దం చెల్లుతుంది. ఆయన అపారమైన దేశభక్తుడు. స్వార్థమన్నది యెరుగని దేశభక్తుడు. శ్రేణికి చెందినవాడు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, దేశోద్ధారకులు కొండా వెంకటప్పయ్య. ప్రకాశము, మహర్షి బులుసు సాంబమూర్తి వంటి మహనీయులలో శ్రీ లక్ష్మీనారాయణ గారొకరు. అంతేగాదు ఆయన అకుంఠిత, నిర్విరామ సంఘ సంస్కరణాభిలాషి; రాజా రామ మోహనరాయ్ శివపాదశాస్త్రి, విద్యాసాగర్, వీరేశలింగం, ముట్నూరి కృష్ణారావు, రఘుపతి వెంకటరత్నంగార్ల తరహాకు చెందిన మహనీయుడు. ఆయన జీవితమే త్రివేణి సంగమమైన పవిత్ర ప్రయాగ అని శ్రీ సోమసుందర్ అన్నారు. "సాహిత్యరంగంలో వారి మాలపల్లి నవలప్రశంసార్హమైనది. ఒకయింగ్లీషు రచయిత్రి నవలను అలంబనంగా తీసికొని వారీ గ్రంథాన్ని రచించినా తెలుగుతనము నిండుగా తొణికిసలాడుతున్న మాలపల్లిలో వారి ప్రతిభకు శాశ్వతస్థితి లభించినదనిఆయన పేర్కొన్నారు.

సమశాలీనమైన రష్యా విప్లవము వంటి ప్రాపంచికసంఘటనలపై తెలుగు మేధావుల అభిప్రాయ ప్రతిరూపాన్ని నైతం ఈ నవల సజీవంగా చిత్రించి అంతర్జాతీయ ప్రాముఖ్యమును పొందిందన్నారు.

శ్రీ రాంపాతమ అధ్యక్షోపన్యాసములో శ్రీ ఉన్నవవారు బహుశాస్త్రార్థ సాధకుడు; ఆయన మెట్టినరంగమంటూ లేదు. అన్నిటిలోనూ అపార గౌరవం పొందినవ్యక్తి. కందుకూరివారి 'రాజశేఖర చరిత్ర' మొదటి సాంఘిక నవలయే కాని వారికన్న కవిగా సంస్కరణ భావాలను వెదజల్లిన శక్తి లక్ష్మీనారాయణగారికే కలిగింది. వీరు జాతీయోద్యమ ప్రభావంనుంచి ఉత్సాహవేశాలను పుంజుకున్నవారు; వీరిప్రభావము జాతీయోద్యమంపైనకూడ ప్రసరించింది. శ్రీయుతులు కొడాలి, రాయప్రోలు, విశ్వనాథ మున్నగు కవులు ఆంధ్ర ప్రశస్తిని కీర్తిస్తున్నసమయంలో ఆంధ్రజాతి జీవితాన్ని కళ్ళముందు ప్రదర్శించిచూపించారీయన. ఇందులో యేవేవో పాత్రలు కనిపించవు మూకఉమ్మడిగా జాతి అంతా చిత్రించబడింది మనజాతే కాదు యీ జాతి వెనుకనున్న నానాజాతులుకనిపిస్తాయి' ఆశక్తి ప్రధమ శ్రేణి రచయితలకు మాత్రమే కలుగుతుంది. బాల్జాక్, యెమిలీ జోలా, విక్టర్ హ్యూగో టాల్‌స్టాయ్, మాక్సిమ్‌గోర్కీ రోమాంరోలా, శరత్, ప్రేమ్‌చంద్ వంటి రచయితలకున్న మహత్తర స్థానాన్ని వీరికి మాలపల్లి ప్రపంచ సాహిత్య చరిత్రలో ప్రసాదించగలదుఅని శ్రీరాంపా వెల్లడించారు.

శ్రీ యం- సుధాకరరావు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించగా యేకగ్రీవామోదాన్ని పొందింది; రమణశ్రీ వందన సమర్పణ చేశారు.

పిఠాపురంలోకళాశాలను నెలకొల్పాలి

హైస్కూలు విద్యార్థుల సంరక్షకుల సంఘస్థాపనసభలో అభ్యర్థన

పిఠాపురం, అక్టో 3

సెప్టెంబరు 21వ తేది సాయంత్రం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ అధ్యక్షతన స్థానిక హైస్కూలు విద్యార్థుల సంరక్షకుల మహాజనసభ జరిగింది. అధ్యక్షులు స్థానికోన్నత పాఠశాల ప్రారంభించబడిన 1938 నుంచి ఈ నెల 9వ తేదీన ప్రభుత్వంవారు యాఅమాన్య శాఖ్యతను స్వీకరించిన నాటి వరకు గల యావత్తు చరిత్రను విశదపరచి పేరెంట్సు అసోసియేషను స్థాపనావశ్యకతను విశదీకరించారు.

తదుపరి స్థానిక హైస్కూలునుతమ యాఅమాన్యం క్రిందికితీసుకున్నందుకు ప్రభుత్వం వారిని అభినందిస్తూ తమ హర్షాన్ని తెల్పుతూను, పతదాశయ సిద్ధిమేరకు అకుంఠిత సేవచేసిన శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణను అభినందిస్తూను, విద్యార్థుల పురోభివృద్ధినీ- ఉన్నత విద్యావ్యాప్తి అవసరాలనూ-విద్యా సంస్థ అభివృద్ధినీ- విద్యార్థుల క్రమశిక్షణను- విద్యాసక్తిని ఇతోధికం చేయటాన్ని సంఘాశయాలుగా కలిగి కృషి సల్పుటకు నిర్ణయిస్తూను మహాజనసభ తీర్మానాలు ఆమోదించింది.

ఈ క్రిందివారు కార్యనిర్వాహక సభ్యులుగా యెన్నుకోబడ్డారు. శ్రీయుతులు నడిపల్లి వెంకటేశ్వర్లు, కొత్త కేశవరావు, డా॥ చెన్నాప్రగడ సీతాపతిరావు, భిషగ్వరకల్లూరి వెంకట సుబ్బారావు, మాడభూషి భావనాచారి, అవంత్స సోమసుందర్, వసువులేటి రంగనాయకులు, జనాబ్ హుసేన్ పా. మేడిదిచక్రరావు, సాకా సూర్య చంద్రరావు, డా॥ ముదిగంటి వెంకట సుబ్బారావు, అల్లంరాజు సత్యనారాయణరావు, శీతల ప్రసాద్ తివారి, బాలాంత్రపు దుర్గాప్రసాదరావు, ఈ పథ్నాలుగురూ కాక మరి అయిదుగురు సభ్యులను కోఆప్టు చేసుకుందుకు. స్థానిక హైస్కూలు హెడ్ మాస్టర్, శాసనసభ్యులు, ఎగువసభ సభ్యులు, సీనియర్ డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ స్కూల్సు, సివిల్ అసిస్టెంటు సర్జెను, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్, మునిసిపల్ కమిషనర్, రైస్మిల్ గార్డనుకూడ ఎక్స్‌ఆఫీషియో సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

సెప్టెంబరు 27 తేదీ సాయంత్రం కన్యకా పరమేశ్వరి ఆలయంలో డాక్టర్ యం. వి. సుబ్బారావు అధ్యక్షతను కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశం జరిగింది. 21 వ తేదీ తీర్మానుసారం ఈ క్రిందివారు కోఆప్టు చేసుకోబడ్డారు. శ్రీ యుతులు పండువాడ సీతారామయ్య, మనోహర్ నాథ్ మాధుర్ (షుగర్ మిల్సు మేనేజరు) చెలికాని జగ్గారావు, డి. సి. వి. వెంకటరావు, వై. వి. భద్రంగారలు

ఈ క్రింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ నడిపల్లి వెంకటేశ్వర్లు (అధ్యక్షులు) శ్రీ భావనాచార్యులు, డా॥ చెన్నాప్రగడ సీతాపతిరావు (ఉపాధ్యక్షులు) శ్రీ అవంత్స సోమసుందర్ (ప్రధాన కార్యదర్శి) జనాబ్ హుసేన్ పా శ్రీ కల్లూరి వెంకట సుబ్బారావు (సంయుక్త కార్యదర్శులు) శ్రీ కొత్త కేశవరావు (కోశాధికారి).

ఈ క్రింది తీర్మానాలు ఆమోదించబడ్డాయి: పిఠాపురంలోని గవర్నమెంటు హైస్కూలును కళాశాలగా రూపొందించేందుకు కృషిసల్పాలని, అందుకు ప్రాతిపదికగా శ్రీ యూనివర్సిటీ కోర్సు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుటకు, అక్టోబరు 2 వ తేదీని విచ్చేయనున్న విద్యాశాఖా మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించుటకు నిర్ణయించబడింది

సెప్టెంబరు 29 వ తేదీ ఉదయం పదిగంటలకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ రావు వెంకట సీతారామస్వామి ముఖ్య కార్యనిర్వాహక సభ్యులందరూ కలుసుకొని పైవిషయాలన్నీ మాట్లాడారు. వారు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలన్నిటిలో తాము తప్పక సహకరిస్తామని, ఐతే హైస్కూలు నామధేయాదివిషయాలపై విద్యాశాఖాధికారుల నుంచి తమకింకా వుత్తరువులు రాలేదని దానికై నిరీక్షిస్తున్నామని సమాధానమిస్తూ సభ్యులను అభినందించారు.

ఆంధ్ర యువతీమండలి సర్వసభ్య సమావేశము

హైదరాబాద్, అక్టోబర్ 3

1958, అక్టోబరు 5వ తేది ఆదివారంనాడు సాయంకాలము 5 గంటలకు ఆంధ్రయువతీమండలి [బర్కత్‌పుర] సర్వసభ్య సమావేశము జరుపబడును. కార్యవర్గ సోదరీమణులందఱు తప్పకుండ సకాలమునకు వచ్చి ఎన్నికలలో పాల్గొనవలెనని గౌరవ కార్యదర్శిని శ్రీమతి ఎ శ్యామలాదేవి కోరుచున్నారు.

3 లక్షలగ్రామాల్లో సమాజ వికాస కార్యక్రమం

నాల్గు లక్షల మంది గ్రామసహాయకులకు శిక్షణలబ్ధి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

భారతదేశంలో సమాజ వికాస కార్యక్రమం ప్రారంభమై నిన్నటికి ఆరేళ్లు పూర్తయింది. సుమారు 16 కోట్ల 40 లక్షల జనాభాగల ప్రాంతాలలో 2,888 అభివృద్ధి కేంద్రాల క్రిందగల 3,02,100 గ్రామాలలో యీ కార్యక్రమం అమలు జరుగుతున్నది.

అలాగే గ్రామ సహాయకుల శిక్షణ కార్యక్రమం క్రింద 1958 జూన్ నెలతో అంతమైన 9 నెలలలోనూ దేశ వ్యాప్తంగా గల అభివృద్ధి కేంద్రాలలో నిర్వహించిన 9,475 శిబిరాలలో 4,38,000 మందికి శిక్షణ యిచ్చారు.

2,095 అభివృద్ధి కేంద్రాలనుంచి వచ్చిన సమాచారాన్ని బట్టి ప్రజలు స్వచ్ఛందంగా నగదు రూపంలోనూ, వస్తు రూపంలోనూ, శ్రమ రూపంలోనూ యిచ్చిన విరాళాల విలువ 1958 మార్చి 31 వరకూ 58.65 కోట్ల రూ. లని తేలింది. ఈ కార్యక్రమానికిగాను ప్రభుత్వానికి యిప్పటివరకూ అయిన ఖర్చు 99.46 కోట్ల రూ.లు. అంటే ప్రజలు యిచ్చినవిరాళాల మొత్తం ప్రభుత్వ వ్యయంలో మాటికి 58 వంతులు.

ప్రభుత్వానికి మొత్తం వ్యయంలో 46.9 కోట్ల రూ. లు మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలోనూ, 29 కోట్ల రూ. లు ద్వితీయ ప్రణాళిక మొదటిసంవత్సరంలోనూ, 29.55 కోట్ల రూ. లు 1957-58 లోనూ ఖర్చు అయినాయి. 1952 అక్టోబరు 2 వ తేదీన యీ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటినుంచీ 1958 మార్చి ఆఖరు వరకూ 1,26,25,000 మణుగుల మేలు రకం విత్తనాలను, 2,28,67,000 మణుగుల రసాయనిక ఎరువులను పంపిణీ చేశారు. 9,06,000 వ్యవసాయ పనిముట్లు పరపరా చేశారు. సుమారు 47,12,000 వ్యవసాయ ప్రదర్శనలు జరిగాయి. మొత్తం 23,22,000 ఎకరాలలో పచ్చి ఎరువులనుపయోగించారు. సుమారు 40,24,000 కంపోస్టు గోతులుతవ్వకంజరిగింది. పశుసంవర్ధన విషయంలో 38,900 జాతిపశువులు, 5,25,000 జాతి పశువులు, అభివృద్ధి కేంద్రాలకు పరపరా చేశారు, మొత్తం 34,87,000 పోతు పశువులకు బుడ్డగొట్టడం 2,90,84,000 ఆవులకు చికిత్స చేయడం జరిగింది.

సాంఘిక విద్యా రంగంలో కూడ అభివృద్ధిని సాధించడం జరిగింది. 1958 మార్చి 31 వ తేదీ వాటికి సమాజ వికాస కార్యక్రమం ప్రాంతాలలో 88,000 ఆవయోజన విద్యా కేంద్రాలు, 30,800 ఆపన మందిరాలు, 1,28,000 ఆకర్మ్యూనిటీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. అక్షరాస్యులైన వారి సంఖ్య 24,79,000. మొత్తం 5,97,000 మంది సభ్యులుగల 92,800 యువజన రైతు క్లబ్బులు వున్నాయి. అని 1,68,000 ఆ సమావేశాలను జరిపాయి.

సమాజ వికాస కార్యక్రమ ప్రాంతాలలోని మహిళా సమితుల సంఖ్య 13,400, వాటి మొత్తం సభ్యత్వం 1,97,000. అని 95,600 సమావేశాలను జరిపాయి, 8,205 గ్రామీణ శిక్షణ కేంద్రాలను నిర్వహించి, 4,25000 ఆ మంది గ్రామ ప్రజలకు శిక్షణ యిచ్చారు.

మొత్తం 1,67,69000 అడుగుల పొడుగుగల మురుగు కాలువలను త్రవ్వారు. పొగరాని పొయ్యిలు 1,55,700 ఏర్పాటు చేశారు. గ్రామాలలో 78,49,000 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల సందులు బాగుచేశారు. 3,65,000 కళ్ళాలు వెలకొల్పారు 1,12,000 మంచినీటి బావులను నిర్మించారు. 1,64,000 పాత బావులను బాగుచేశారు. మొత్తం 70,900 మైళ్ళ పొడవుగల కచ్చా రోడ్లు నిర్మించారు. 80,100 మైళ్ళ పొడవుగల కచ్చా రోడ్లను మరమ్మతులుచేశారు. 42,900 చిన్న వంతెనలను నిర్మించారు.

గ్రామ నాయకుల శిక్షణ

గ్రామ నాయకుల శిక్షణకు ఏర్పాటైన యీ కార్యక్రమ పథకం 1957 అక్టోబరు 2 వ తేదీన ప్రారంభమైంది. జూలై, ఆగస్టు సెప్టెంబరు నెలలలో యీ శిక్షణ తీవ్రతరం చేశారు. ఈ మూడు నెలలలోనూ శిక్షణ ముగించిన వారితోకలిపి యీ పథకం క్రింద తలపెట్టిన 10 లక్షల మంది గ్రామ సహాయకులకు వ్యవసాయ విషయాలలో శిక్షణ యివ్వడం దాదాపు పూర్తయినట్లే.

క్రిందటి గాంధీ జయంతి నాడు యీ శిక్షణ కార్యక్రమం మొదలైనప్పటినుంచీ, ఒక్కొక్క గ్రామ శిక్షకుని మండలంలో 50 మంది గ్రామీణులతో నివసిస్తున్నారు యీ 3 రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఆ గ్రామ ప్రజల అభీష్టం మేరకు శిక్షణ పొందడానికి ముందుకు వస్తున్నారు.

శిక్షణ పొందినవారి సంఖ్య రాష్ట్రాలవారీగా చూస్తే యీవిధంగా వుంది: బీహారు 91,107, ఉత్తరప్రదేశ్ 76,886, బొంబాయి 55,412, ఆంధ్రప్రదేశ్ 46,281, మధ్యప్రదేశ్ 36,904, పంజాబు, 31,270, మద్రాసు 21,925, ఒరిస్సా 20,533, అస్సాం 13,675, కేరళ 11,894, రాజస్థాన్ 10,516, మైసూరు 95.7, పశ్చిమ బెంగాల్ 8,240, ఢిల్లీ 802, త్రిపురా 774, హిమాచల ప్రదేశ్ 422, ఈశాన్య సరిహద్దు ప్రాంతం 111, పుదుచ్చేరి 296.

ఈశిబిరాల నిర్వహణ ఫలితంగా వివిధ రాష్ట్రాలు సాధించిన లక్ష్యాలపరంగా శాతం యీ విధంగావున్నది:- బీహారు నూటికి 98 వంతులు అస్సాం నూటికి 81 వంతులు, ఉత్తరప్రదేశ్ నూటికి 76 వంతులు, బొంబాయి, పంజాబు నూటికి 74 వంతులు, ఆంధ్రప్రదేశ్ నూటికి 70 వంతులు, మధ్యప్రదేశ్ నూటికి 59 వంతులు, కేరళ నూటికి 50 వంతులు.

1957 ఏప్రిల్‌లో ముస్సోరీలో జరిగిన అభివృద్ధి కమిషనర్ల సమావేశం నిర్ణయం మేరకు యీ శిక్షణ శిబిరాలు ఏర్పాటయినాయి.

రైల్వేల్లో గణాంకశాఖ ప్రముఖపాత్ర

రైల్వేశాఖ మంత్రుల వివరణలు

న్యూఢిల్లీ, అక్టో 3

భారత రైల్వేలు యెదుర్కొనవలసి వస్తున్న దైనందినసమస్యలకు పరిష్కార మార్గాలను సూచించి రైల్వేనిర్వహణ సంస్థలకు తగు సలహా లివ్వడంలో గణాంకశాఖ ప్రముఖపాత్ర వహించవలసి వున్నదని ఈ వారం ప్రారంభంలో యిక్కడ రైల్వేగణాంకశాఖోద్యోగుల సమావేశానికి ప్రారంభోత్సవము జరుపుతూ రైల్వేమంత్రి శ్రీ జగజీవన్ రాం ఉద్ఘాటించారు.

రైల్వేల ఆర్థికశాఖ కమిషనరు, శ్రీ కె.దయార్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. రైల్వేబోర్డు సభ్యులూ, ఉద్యోగులూ, వివిధ మండలిక రైల్వేలలో పనిచేస్తున్నగణాంకశాఖోద్యోగులూ యీ సమావేశానికి హాజరయ్యారు.

గణాంకశాఖోద్యోగులు పరిశోధనాలయాలలో పనిచేసే పరిశోధకులవంటివారనీ, వారికృషికి విశేషప్రయోజనాత్మకమైనదనీ: లెక్కలను సేకరించడంతోచేగాక, వాటివివరణలనుకూడా వారు అందజేయాలనీ, అప్పుడే ఆ రైల్వే నిర్వహణ శాఖవారికి లాభదాయకమౌతాయనీ ఆయనఅన్నారు. తమకు లభించిన సమాచారాన్ని ఆధారం చేసుకుని తీసుకున్న నిర్ణయాలు పరిణామవో కావో పరిశీలించేందుకు సమూనా పర్యేలు జరపాలని కూడా సూచించారు.

లెఖ్ఖలూ, అవసరమైన సమాచారమూ సకాలంలో అందకపోతే, వాటిప్రయోజనమేమీఉండబోదనీ, అందువల్ల వాటిని త్వరగా తయారుచేసి రైల్వేశాఖకు అందజేయాలనీ శ్రీ జగజీవన్‌రామ్ సలహాయిచ్చారు.

రైల్వేబోర్డు సభ్యులుకూడా యీ సమావేశంలో ప్రసంగించారు.

భారతీయ రైల్వేలు అనేక రకాల కొత్త పథకాల క్రింద ఎంతో పెద్ద మొత్తాలు వెచ్చిస్తున్నాయనీ, ఈ పథకాల ఫలితంగా రైల్వేలు ఎంతవరకు బాగుపడింది మదింపు చేయడానికి ఒక సమర్థమైన గణాంక సంస్థ ఉండడం అవసరం అనీ, యీ సమావేశంలో మరువాడు ప్రసంగిస్తూ రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ పావవాత్‌ఖాన్ చెప్పారు.

వివిధభారతి కార్యక్రమంలో కర్నాటక సంగీతం

న్యూఢిల్లీ, అక్టో 3

ఆకాశవాణి వినోద కార్యక్రమం వివిధభారతిశాఖ్రోత్సవ సందర్భంలో యీనెల 8 వ తేదీనుంచి ప్రతిరోజూ 90 నిముషాలపాటు కర్నాటకసంగీతం ప్రసారం చేయబడుతుంది. 25.22 మీటర్లపై యీ కార్యక్రమాన్ని సాయంత్రం 4 1/2 గంటల నుంచి 6 గంటల వరకూ వినవచ్చును.

గ్రామ వార్తలు

చిత్రశిల్పి శ్రీ బి. రామకృష్ణదాసు సన్మానసభ

సదాశివపేట, అక్టో 3

స్థానిక శ్రీ రామ మందిరంలో "అభ్యుదయ సంఘం" వారిపక్షాన శ్రీ బి. రామకృష్ణదాసు సన్మానసభ సెప్టెంబరు 28 వ జరుపబడెను.

సంగమేశ్వరాలయం నుండి శ్రీ రామ మందిరంవరకు యీసందర్భంగా గొప్ప ఊరేగింపు జరిగెను. శ్రీ జి. పాండురంగారావు ప్రార్థనాగీతంతో సభ ప్రారంభమైనది. ఈ సన్మానసభకు శ్రీ వి.సత్యనారాయణ మూర్తి అగ్రాసనాధిపత్యంవహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వి. బుచ్చయ్య స్వాగతం చెప్పారు. శ్రీ సేడిది విశ్వనాథం పట్టుశాలువతో శ్రీ బి. రామకృష్ణదాసును సన్మానించి సన్మానపత్రం చదివిరి శ్రీ గోవింద రామదాసులవారు సభకు ప్రారంభిస్తూ శ్రీ రామకృష్ణదాసులో అనేకాలకు ప్రాయంనుండి కళోపాసనోత్సాహముండటం గమనించబడిందనీ, తమకు వారికున్న ప్రగాఢతమమైన గురుశిష్యత్వ భావము ఇత్యాదివారి జీవిత విశేషాలను తెలుపుతూ ఉపనిషత్తులు, ఋక్కులు ఉదాహరిస్తూ కళ, దానివిశిష్టత; మానవుని జీవితంలో కళ, కళల స్వయాపాలు వివరించారు. ఆతరువాత శ్రీయుతులు కె. రామిరెడ్డి బి. ఎ శెట్టిదేవప్ప, టి. విశ్వనాథ రావు, టి వి గుప్త, కె సోమయ్య, బచ్చు వెంకటేశ్వర గుప్త (అడ్వొకేట్) ఎం. జగదీశ్వర్, కె. ఆర్. రెడ్డి, ఆగమయ్య, శివనాగప్ప (పురపాలక సంఘాధ్యక్షుడు) మొదలుగాగలపురప్రముఖులు కవులు, వివిధ రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీ దాసు 28 సం॥ ప్రాయంలోనే చిత్రలేఖనం, శిల్పం, నాట్యం, నభచిత్రకళల్లోప్రావీణ్యం సంపాదించుకోవడము సంతోషమనీ, వీరు భారతీయ కళవైభవానికి వన్నెతేవలయునని ఉపన్యసించిరి. సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ బి. రామకృష్ణదాసు కృతజ్ఞతలు అందజేశారు. ఆతరువాత శ్రీ పి. జి. స్వామి (ఆహ్వానసంఘ కార్యదర్శి) ధన్యవాదము లర్పించిరి. శ్రీ దాసు రచించిన అనేక కళా ఖండాలు శిల్ప చిత్రాలు సభ చిత్రాలు మొదలయినవి ప్రదర్శింపబడినవి [ఉ. వి]

కవి, కథక సమ్మేళనము

నారాయణపురం, అక్టో 3

స్థానిక శ్రీరామ గ్రంథాలయపక్షమున సెప్టెంబర్ 28 వ తేదీ రాత్రి శ్రీ సమిలికొండ వరహాస్వామి అధ్యక్షతన కవికథక సమ్మేళనము జరిగినది. కాలూకాలోని పలు ప్రాంతములనుండి వచ్చి పాల్గొన్న పదునేడుగురు రచయితలు తమ తమ కవితా, కథాగేయ, గేయ వాటికలను వినిపించిరి. ఆహూతులయిన రచయితలకు స్థానిక దేశపాండ్య (గ్రంథాలయ నిర్వాహకులు) విందు జరిపినారు.

సమ్మేళనానంతరము గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కె. యం. కర్ణ నవోదయసమితి కార్యవర్గమును వారి సాహితీ కార్యక్రమమును సభికులకు పరిచయము గావించిరి సమితిసహాయ కార్యదర్శి శ్రీ జి. చంద్రమౌళిసమితి కార్యక్రమమును వివరీకరించిరి.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ బి. అచ్యుతరాజు సమితిపక్షమున వెలువడనున్న గేయసంపుటికి ఉదారముగా విరాళములొసగి ప్రోత్సహించవలసినదనీ, ఇట్టి సమ్మేళనములు ప్రతిమాసమున కొకసారి జరిపించుచు ప్రజలలో సాహితీ చైతన్యమును కలిగించవలెననీ పేర్కొనిరి.

ప్రభుత్వానికి ఎల్లరి సహకారం

ఆదోనిలో శ్రీ గోపాలరెడ్డి ఉద్యోధ

ఆదోని, అక్టో 3

ఎమ్మిగనూర్ సహకారసంఘ భవనానికి గత ఆదివారంనాడు కేంద్ర పౌరవ్యయాల మంత్రి శ్రీ కెశవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఆయన రాయలసీమ మిల్లులకెమేనుకూడా ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో ప్రధాన పాత్ర వహించే కార్మికులకు సముచిత సౌకర్యాలు కల్పించవలసిన ఆవశ్యకతను ఆయన పేర్కొన్నారు.

ఆవేళ ఆదోని మున్సిపాల్టీ వారాయనకు పౌర సన్మానపత్రం సమర్పించారు. దానికి జవాబిస్తూ శ్రీ గోపాలరెడ్డి దేశాన్ని ఎదుర్కొంటున్న విదేశీ మారకద్రవ్యం కొరతను తెలిపారు ప్రతివారూ యీక్లిష్టస్థితిలో ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా ఆయనవిజ్ఞప్తి చేశారు.

అక్కడినుండి శ్రీగోపాలరెడ్డి గుంతకల్లువెళ్ళారు. (యు.పి.ఐ)

శ్రీలక్కావర్ధుల వేంకటేశ్వర్లకు

శ్రీ డి. వి. నరసరాజుచే స్వర్ణ